ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

TUESDAY 13TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 284 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 13 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 284 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కరూర్ తొక్కిసలాటతో టీవీకేకు సంబంధం లేదు...
### సీబీఐకి చెప్పిన విజయ్



## రైతులకు బోనస్ డబ్బులు విడుదల



**హైదరాబాద్, జనవరి 12 (అక్షరం న్యూస్)**
తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి పండుగ వేళ రాష్ట్ర రైతాంగానికి తీపి కబురు అందించింది. ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన 'సన్న వడ్లకు బోనస్ల పథకాన్ని అమలు చేస్తూ, తాజా నిధులను విడుదల చేయడం గమనార్హం. సంక్రాంతి పండుగను రైతులు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం సన్న వడ్ల బోనస్ నిధులను భారీగా విడుదల చేసింది. పౌరసరఫరాల శాఖ తాజాగా రూ.500 కోట్లను విడుదల చేయడంతో, ఈ సీజన్‌లో ఇప్పటివరకు పంపిణీ చేసిన మొత్తం బోనస్ నిధులు రూ.1,429 కోట్లకు చేరుకున్నాయి. గతంలో ప్రకటించిన విధంగా క్వింటాల్ సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 అదనపు బోనస్‌ను అందిస్తోంది. మద్దతు ధరతో పాటు ఈ బోనస్ నేరుగా రైతుల ఖాతాల్లో జమ కావడంతో, క్వింటాల్ వడ్ల ధర రైతులకు గణనీయంగా పెరిగినట్లయింది. ముఖ్యంగా ధాన్యం విక్రయించిన కొద్ది రోజుల్లోనే నిధులు విడుదల కావడం పట్ల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.
సన్న రకాల సాగు దిశగా ప్రోత్సాహం

## మేడారం మహాజాతర బ్రోచర్, పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్, జనవరి 12 (అక్షరం న్యూస్)**
గిరిజన సంక్షేమ శాఖ రూపొందించిన మేడారం మహాజాతర బ్రోచర్, పోస్టర్‌ను అధికారికంగా ఆవిష్కరించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎ (ట్విట్టర్) ఖాతా ద్వారా వివరాలను వెల్లడించారు.మేడారం మహాజాతరను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ ప్రచార సామగ్రిని సిద్ధం చేసినట్లు సీఎం పేర్కొన్నారు. గిరిజన సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశిష్టత ప్రతిబింబించేలా బ్రోచర్, పోస్టర్‌ను రూపొందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీమతి కొండా సురేఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, ఎమ్మెల్యే శ్రీ అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ శ్రీ బలరాం నాయక్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నట్లు రేవంత్ రెడ్డి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. జాతర విజయవంతానికి అందరూ పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు.
దేశంలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవంగా పేరుగాంచిన మేడారం మహాజాతరను భక్తులు ఎలాంటి అసౌకర్యం లేకుండా దర్శించుకునేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.



### ప్రభుత్వ ఉద్యోగుల డీఏ 3.64% పెంచుతూ తెలంగాణ
## సర్కారు జీవో విడుదల



**హైదరాబాద్, జనవరి 12 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం సంక్రాంతి వేళ భారీ ఊరటనిచ్చింది. పెండింగ్‌లో ఉన్న డియర్నెస్ అలవెన్స్ (డీఏ) పెంపుపై ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయడంతో ఉద్యోగ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. పెరిగిన వేతనాలు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం 3.64% డీఏను పెంచుతూ జీవో విడుదల చేసింది. ఇది 2023 జూలై 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ పెంపు వల్ల పెరిగిన అదనపు వేతనాన్ని 2026 జనవరి నెల జీతంతో కలిపి ఫిబ్రవరి 1వ తేదీన నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేస్తారు. కేవలం సచివాలయ ఉద్యోగులే కాకుండా, మున్సిపల్ సిబ్బంది, జిల్లా పరిషత్ ఉద్యోగులు, ఎయిడెడ్ విద్యాసంస్థల సిబ్బంది

## అసైన్డ్ భూములపై కీలక ప్రకటన చేసిన మంత్రి పొంగులేటి



## జిల్లాలను రద్దు చేస్తే ఉద్యమమే
### కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 12 (అక్షరం న్యూస్)**
తెలంగాణలో జిల్లాల పునర్విభజన అంశం మరోసారి రాజకీయ వేడిని రాజేసింది. రాష్ట్రంలో జిల్లాల సంఖ్యను తగ్గించే యోచనలో ప్రభుత్వం ఉందన్న వార్తలపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.టి. రామారావు (కేటీఆర్) చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి.
పాలనా సౌలభ్యం వర్సెస్ పునర్వ్యవస్థీకరణ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరిపాలనా సౌలభ్యం కోసం 10 జిల్లాలను 33 జిల్లాలుగా విభజించిన సంగతి తెలిసిందే. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజనను సమీక్షించి, కొన్ని జిల్లాలను రద్దు చేసే అవకాశం ఉందన్న ప్రచారంపై కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహబూబ్‌నగర్‌లో జరిగిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ప్రజల చెంతకు పాలనను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఏర్పాటు



### ఈనెల 12న రెండు కొత్త
## పథకాలు అమలు



## పీఎస్ఎల్వీ సీ-62 విఫలం!

కొత్త ఏడాదిలో ఇస్రో తొలి ప్రయోగం ఫెయిల్
మూడో దశలో అంతరాయం
కక్ష్యలోకి చేరని 16 శాటిలైట్లు
పీఎస్ఎల్వీ ఫెయిల్ కావడం వరుసగా ఇది రెండోసారి



# ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న అక్షరం దినపత్రిక

**– పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**– 2026 అక్షరం దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 12 అక్షరం న్యూస్ :**

నిత్యం వినూత్న కథనాలు, ప్రజాసమస్యలపై నిర్మాణాత్మక వార్తలతో అక్షరం దినపత్రిక ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని నిజాయితీగా ప్రతిబింబిస్తూ, ప్రజల గొంతుకగా అక్షరం దినపత్రిక నిలుస్తోందని ఆయన ప్రశంసించారు.సోమవారం అక్షరం దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన 2026 ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పత్రికలు కేవలం వార్తలు మాత్రమే కాకుండా ప్రజల్లో చైతన్యం నింపే సాధనాలుగా మారాలని, ఆ దిశగా అక్షరం దినపత్రిక సమర్థవంతంగా పని చేస్తోందని అన్నారు. ప్రజల సమస్యలను బాధ్యతాయుతంగా వెలుగులోకి తీసుకువచ్చి, పాలనకు -- ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న పత్రికగా అక్షరం గుర్తింపు పొందిందని తెలిపారు.అక్షరం దినపత్రిక రూపొందించిన 2026 క్యాలెండర్‌లో ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ సెలవులు, జాతీయ--రాష్ట్ర ప్రాధాన్యత గల దినోత్సవాలు, ముఖ్య తేదీలు సమగ్రంగా పొందుపరిచినట్లు తెలిపారు. ఈ క్యాలెండర్ ప్రజల దైనందిన జీవితంలో మార్గదర్శకంగా నిలుస్తుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి అక్షరం ప్రతినిధి దొమ్మటి రాజేష్, సీనియర్ పాత్రికేయులు సోమకుమార్, పని



సుదర్శన్, నూనె శ్రీనివాస్ తో పాటు పలువురు పాత్రికేయులు, అక్షరం అభిమానులు పాల్గొన్నారు. కలెక్టర్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరగడం అక్షరం దినపత్రికకు మరింత గౌరవం, ప్రోత్సాహంగా నిలిచిందని వారు పేర్కొన్నారు.

# ప్రజా చైతన్యంలో అక్షరం దినపత్రిక కీలకం

**-- పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు**

**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 12 అక్షరం న్యూస్ :**

నిత్యం నూతనమైన, ప్రజలకు ఉపయోగపడే వార్త కథనాలతో ప్రజల్లో చైతన్యం కలిగించడంలో అక్షరం దినపత్రిక కీలక పాత్ర పోషిస్తోందని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా ప్రతిబింబిస్తూ, పాలనకు -- ప్రజలకు మధ్య విశ్వసనీయ సమాచార వేదికగా అక్షరం దినపత్రిక నిలుస్తోందని ఆయన అభినందించారు.సోమవారం అక్షరం దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన 2026 ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను అదనపు కలెక్టర్ డి. వేణు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పత్రికలు కేవలం వార్తలకే పరిమితం కాకుండా ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేసే సాధనాలుగా పనిచేయాలని అన్నారు. ఆ దిశగా అక్షరం దినపత్రిక నిరంతరం బాధ్యతాయుత పాత్రను నిర్వహిస్తోందని ప్రశంసించారు.

ప్రజాసమస్యలపై అక్షరం దినపత్రిక ప్రచురించే కథనాలు పాలన వ్యవస్థ దృష్టిని ఆకర్షించే స్థాయిలో ఉండటమే కాకుండా, సమస్యల పరిష్కార దిశగా చర్చకు దారితీస్తున్నాయని అదనపు కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఇటువంటి సామాజిక బాధ్యతను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోపెద్దపల్లి అక్షరం ప్రతినిధి దొమ్మటి రాజేష్, సీనియర్ పాత్రికేయులు సోమకుమార్, పని సుదర్శన్, నూనె శ్రీనివాస్తో పాటు పలువురు పాత్రికేయులు, అక్షరం దినపత్రిక సిబ్బంది పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరగడం అక్షరం దినపత్రికకు మరింత ప్రోత్సాహం, గౌరవంగా నిలిచిందని వారు తెలిపారు.



సత్యం, సామాజిక బాధ్యత అనే విలువలతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న అక్షరం దినపత్రిక ప్రజా చైతన్యానికి దీపస్తంభంగా నిలుస్తోందని కార్యక్రమంలో పాల్గొన్నవారు.

# ప్రతి అక్షరం ఒక ఆయుధంగా నిజాలను నిర్భయంగా వెలికి తీస్తున్న అక్షరం

**– పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ**

**– 2026 అక్షరం దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఏసిపి**

**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 12 అక్షరం న్యూస్ :**

అక్షరమే ఆయుధంగా నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న పత్రిక అక్షరం దినపత్రిక అని పెద్దపల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గజ్జి కృష్ణ ప్రశంసించారు. సమాజంలో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలపై భయంకాకుండా వెలుగులోకి తెస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న పత్రికగా అక్షరం ప్రత్యేక గుర్తింపు పొందిందని అన్నారు.

సోమవారం అక్షరం దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన 2026 ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను ఏసిపి గజ్జి కృష్ణ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో పత్రికలు నాలుగో స్థంభంగా వ్యవహరిస్తూ సమాజానికి దిశానిర్దేశం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఆ బాధ్యతను అక్షరం దినపత్రిక సమర్థంగా నిర్వర్తిస్తూ ప్రజల మన్ననలు పొందుతోందని అభినందించారు.

అక్షరం దినపత్రిక ప్రచురిస్తున్న కథనాలునిజాయితీ, నిష్పక్షపాతత్వం, ప్రజా ప్రయోజనం అనే మూలసూత్రాలతో సాగుతున్నాయని ఏసిపి తెలిపారు. చట్టం, న్యాయం, శాంతి భద్రతల పరిరక్షణలో మీడియా పాత్ర కీలకమని, ఆ దిశగా అక్షరం దినపత్రిక పోలీస్ శాఖకూ ప్రజలకు మధ్య అవగాహన పెంచే వేదికగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకుడు ప్రేమ్ సాగర్ రెడ్డి, పెద్దపల్లి అక్షరం ప్రతినిధి దొమ్మటి రాజేష్, సీనియర్ పాత్రికేయులు



సోమకుమార్, పని సుదర్శన్, నూనె శ్రీనివాస్తో పాటు పలువురు పాత్రికేయులు, అక్షరం దినపత్రిక సిబ్బంది పాల్గొన్నారు. ఏసిపి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరగడం పత్రికకు మరింత ప్రోత్సాహం, గౌరవంగా నిలిచిందని వారు పేర్కొన్నారు.

# ప్రజల పక్షాన నిలిచే అక్షరం

**-ప్రభుత్వం--ప్రజల మధ్య వారధి: అక్షరం దినపత్రిక**

**-అక్షరం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 12 అక్షరం న్యూస్ :**

ప్రతి అక్షరాన్ని ఆయుధంగా మలుచుకొని ప్రజల హక్కుల కోసం నిర్భయంగా పోరాడుతున్న దినపత్రిక అక్షరమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కొనియాడారు. ప్రజల సమస్యలను నిక్కచ్చిగా వెలుగులోకి తెస్తూ, వినూత్న కథనాలతో సమాజాన్ని చైతన్యపరుస్తున్న అక్షరం దినపత్రిక ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని ఆయన అన్నారు.

ప్రభుత్వం--ప్రజల మధ్య వారధిగా నిలుస్తూ ప్రజాపక్ష స్వరాన్ని బలంగా వినిపిస్తున్న అక్షరం పాత్ర అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. సమాజంలో మార్పుకు దోహదపడే వార్తలతో పాటు విలువైన సమాచారాన్ని అందిస్తూ అక్షరం తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుందని తెలిపారు.

ఈ సందర్భంగా అక్షరం దినపత్రిక రూపొందించిన 2026 ఆంగ్ల క్యాలెండర్‌ను మంత్రి శ్రీధర్ బాబు మంథనిలో సోమవారం ఆవిష్కరించారు. ప్రజాసేవనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అక్షరం ప్రయాణం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అక్షరం దినపత్రిక పెద్దపల్లి ప్రతినిధి దొమ్మటి రాజేష్ కాల్వ శ్రీరాంపూర్ పాత్రికేయుడు ఓడ్నాల అజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.





## పంచాయతీ పాలకవర్గానికి సన్మానం

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -12(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మం డలంలోని చీకోడ్ గ్రామ నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి గ్రామ సభ జరుగుతున్న నేపథ్యంలో సోమవారం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి శాలువాలతో సన్మానం చేశారు. వారికీ శుభాకాంక్షలు తెలిపారు మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో నెల కొ న్న సమస్యలకు,వాటి పరిష్కారానికి వారధిగా గ్రామ సర్పంచ్, పాలక వర్గం పాలన కొనసాగించాలని కోరారు.ప్రజలు ఇచ్చిన పదవి గ్రామ అభివృద్ధి తో పాటు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు, ఉప సర్పంచ్ అస రంజిత్, వార్డు సభ్యులు కరెడ్ల సునంద, బాధ నరేష్, గున్నాల వెంకట స్వామి, ఇతర వార్డు సభ్యులు పంచాయతీ అధికారులు సిబ్బంది, గున్నాల రమేష్ గౌడ లు పాల్గొన్నారు

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -12(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రం లో గల ఎరువుల దుకాణాలను సోమవారం టాస్క్‌ఫోర్స్ అధికారులు వ్యవసాయాధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.

. ఈ సందర్భంగా స్టాక్ బోర్డు,స్టాక్ రిజిస్టర్లు, బిల్లులు, లైసెన్సులు పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల నిల్వలు ఉన్నాయా అనే అంశాలపై దృష్టి సారించారు.

రైతులకు నాణ్యమైన ఎరువులు సరైన ధరలకు అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా మండల వ్యవసాయ అధికారి అనుష మాట్లాడుతు ముస్తాబాద్ లో ఎటువంటి ఎరువుల కొరత లేధని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ తనిఖీ లో మండల వ్యవసాయ అధికారి అనూష, తహశీల్దార్ రాంచందర్ ఎస్ ఐ గణేష్ లు పాల్గొన్నారు

## ముగ్గుల పోటీలో విజేతలు గెలిచిన మహిళలకు ప్రైజ్ మనీ అందజేసిన మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరు స్వప్న సదానందం.



**కరీంనగర్/జమ్మికుంట/జనవరి 12/అక్షరం న్యూస్:**

జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవెంట్స్ సౌండ్స్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జమ్మికుంట మార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం పాల్గొన్నారు.సంక్రాంతి పండుగ సందర్బంగా మహిళలకు ముగ్గుల పోటీ ఈవెంట్స్ సౌండ్స్ వారు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు.మొదటి బహుమతి గా గెలుపొందిన వారికీ 5,000 రూపాయలురెండవ బహుమతి గా గెలుపొందిన వారికీ 3,000 రూపాయలు

మూడవ బహుమతి గా గెలుపొందిన వారికీ 1,500 రూపాయలు ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం చేతుల మీదగా అందించారు.ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి మంతెన హేమలత, మార్కెట్ వైస్ - ఛైర్మెన్ ఎర్రం సతీష్ రెడ్డి , జమ్మికుంట మండలం పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక - శివ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వి హెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యాళ్ల హరీష్ రెడ్డికి ఘన సన్మానం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గంలో వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డికి స్థానిక రామగుండం నియోజకవర్గ వీహెచ్ఆర్ ఫౌండేషన్ టీం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు అందిస్తున్న సేవలకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి రాము మాట్లాడుతూ, గత నాలుగు సంవత్సరాలుగా వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, రోగులు, కార్మికులు, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి పెద్ద కొడుకులా కష్టసమయంలో ముందుండే వ్యక్తిగా హరీష్ రెడ్డి రామగుండం నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించుకున్నారని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యాళ్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ, తన తల్లి గారి ఆలోచనలకు కార్యరూపమే వీహెచ్ఆర్ ఫౌండేషన్ అని తెలిపారు. జీవితంలో సంపాదించిన పేరు, సంపద నలుగురికి పంచినప్పుడే దానికి అర్థం ఉంటుందని తన తల్లి చెప్పిన మాటలే తనకు స్ఫూర్తి అని అన్నారు. అన్ని దానాలలో విద్యా దానం అత్యంత గొప్పదని పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గానికి చెందిన నిరుపేద వైద్య విద్యార్థి మేకల డార్విన్‌కు ఈ ఏడాది వ్యక్తిగత ఖర్చుల నిమిత్తం రూ.36 వేల ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అయిత శివ, ఎన్వీ రమణారెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, అనుముల కళావతి, పోలాడి శ్రీనివాసరావు, పర్స స్వాతి, దుర్గాప్రసాద్, కొండ సురేష్, పోయిల రవి, రాజు, దొమ్మేటి శేఖర్‌లతో పాటు ఫౌండేషన్ సభ్యులు మోలుగురి శ్యామ్, దాడి తిరుమల్, యుగేందర్, ప్రవీణ్, బోడిగి శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మూడు మహిళా సంఘాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ క్రీడా సామాగ్రి అందజేత..!

- మహిళా సంఘాలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మహిళల శారీరక దృఢత్వం, క్రీడా ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మేరభారత్ యూత్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో మూడు మహిళా సంఘాలకు క్రీడా సామాగ్రిని అందజేశారు. వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా యువజన సంఘాలు, యూత్ క్లబ్ లతోపాటు శ్రీ సరస్వతి మహిళా మండలి, తెలంగాణ మిత్ర మండలి శివాణి మహిళా మండలి సంఘాలకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, మహిళలు క్రీడల్లో ముందుకు రావడం సమాజ అభివృద్ధికి శుభ సూచికమన్నారు. క్రీడలు ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంచుతాయని తెలిపారు. మహిళా సంఘాలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువతికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తోపాటు శ్రీసరస్వతి మహిళా మండలి గోలివాడ జ్యోత్స్న, తెలంగాణ మిత్ర మండలి దాసరి మమత, శివాని మహిళా మండలి ఎండీ రేష్మా తదితరులు పాల్గొన్నారు. మహిళల అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ, మందల రమాదేవి, సుశీల, కావేరి, రోజ, హేమ, అనూష, సాయివర్ష, మీరా భారత్ యూత్ కోఆర్డినేటర్, అకౌంటెంట్ రవీందర్ తరితరులు పాల్గొన్నారు.

# దళిత హక్కుల అమలుపై తక్షణమే చొరవ చూపాలి

**న్యాయం జరగకపోతే పోరాటం తప్పదు**
**అఖిల సంఘాల ఐక్యవేదిక**




**పెద్దపల్లి టౌన్ జనవరి 12 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలో మహిళా చట్టాలు,మానవ హక్కుల చట్టాలు,ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాలు మరియు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు ఏవీ సరిగా అమలు కావడం లేదని అఖిల సంఘాల ఐక్యవేదిక నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు ఈ అంశాలను ప్రముఖంగా ప్రస్తావించి,భవిష్యత్ కార్యాచరణపై పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర నాయకులు మైన్ రాజేశం, ఎస్సీ ఎస్టీ సింగరేణి నాయకులు పులి మోహన్ మాట్లాడుతూ గత కొంతకాలంగా జిల్లాలో మహిళల రక్షణ చట్టాలు,మానవ హక్కుల చట్టాలు, పౌర హక్కులు మరియు ఎస్సీ,ఎస్టీల రక్షణ కోసం రూపొందించిన అత్యాచార నిరోధక చట్టాలు ఏమాత్రం వర్తించడం లేదని స్పష్టం చేశారు. ఈ వైఫల్యానికి సంబంధించి తమ వద్ద అనేక సాక్ష్యాధారాలు ఉన్నాయని తెలిపారు. బాధితులకు న్యాయం చేయడం దేవుడెరుగు, వారిపైనే కేసులు పెడుతూ మరింత అన్యాయానికి గురి చేయడం జరుగుతుందని నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలను తక్షణమే అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకొని, బాధితులకు న్యాయం చేయాలని అఖిల సంఘాల ఐక్యవేదిక నాయకులు జిల్లా యంత్రాంగాన్ని, పాలకులను డిమాండ్ చేశారు. దళిత హక్కుల అమలుపై పాలకులు తక్షణమే చొరవ చూపాలని కోరారు. తమ సమస్యలకు,బాధితులకు న్యాయం జరగనియెడల యావత్ ఎస్సీ, ఎస్టీ వర్గాలందరూ ఏకమై దశలవారీగా పోరాటాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఇందులో భాగంగా, త్వరలో 5 వేల మందితో పెద్దపల్లి కలెక్టరేట్ ముట్టడితో సహా నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు ప్రకటించారు. ఈసమావేశంలో డీఎస్పీ నాయకులు కనకం గణేష్,ఎస్సీ ఎస్టీ నాయకులు దుర్గం నరసయ్య, ఆల్ ఎంప్లాయిస్ నాయకులు బచ్చలి రాజయ్య, ఎస్సీ ఎస్టీ మాజీ విజిలెన్స్ సభ్యులు కొంకటి లింగమూర్తి, అంబేద్కర్ సంఘం మహిళా నాయకురాలు భవాని, రామిళ్ల శారద తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎంపీపీకి వివేకానంద స్ఫూర్తి పురస్కారం



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/ జనవరి 12/అక్షరం న్యూస్:

కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కి వివేకానంద జన్మదిన సందర్భంగా సోమవారం హైదరాబాదులోని త్యాగరాజ గాన సభలో శ్రీస్వామి వివేకానంద స్ఫూర్తి పురస్కారం అందుకున్నారు. ప్రజా ప్రతినిధిగా ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీ గా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ, గత 30 సంవత్సరాలుగా ప్రజలందరికీ ఎన్నో సేవలు అందించి నందుకుగాను, జాతీయ తెలుగు సారస్వత పరిషత్ మరియు ఆది లీల ఫౌండేషన్ న్యూఢిల్లీ వారి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గోపగోని సారయ్య గౌడ్ కు మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, వకులాభరణం కృష్ణమోహన్, మెజిస్ట్రేట్ టీ నర్సిరెడ్డి చేతులమీదుగా శ్రీ వివేకానంద స్ఫూర్తి పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా ఎల్లవేళలా ప్రజలకు ఎంతో సేవలు అందిస్తున్న గోపగోని సారయ్య గౌడ్ మరిన్ని గొప్ప గొప్ప పదవుల్లో ఉండాలని కోరుకుంటున్నామని అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షుడు కేసిరాజు రాంప్రసాద్, ఆ శాఖ తెలంగాణ విభాగం ప్రధాన కార్యదర్శి ఇప్పలపల్లి చంద్రహాస్, ఆది లీల ఫౌండేషన్ న్యూఢిల్లీ ఫౌండర్ చైర్మన్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఉద్యోగ సమస్యలపై సీఎం దృష్టికి తీసుకెళ్లిన టీజీ ఓఏ జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్‌డీఏ విడుదల, ఉద్యోగ సమస్యల పరిష్కారంపై హామీఇచ్చినముఖ్యమంత్రి



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 12 అక్షరం న్యూస్;**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (ు+ూూ) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్ ఈరోజు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గారిని, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారిని, రాజ్యసభ ఎంపీ అనిల్ యాదవ్ గారిని కలిసి పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ఎన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కేంద్ర కమిటీ డైరీ, వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఈ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ ఉద్యోగులకు డీఏను ఈరోజే విడుదల చేస్తున్నామని, ఇతర ఉద్యోగ సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ు+ూూ అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి శ్యామ్, అసోసియేట్ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు, 33 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ు+ూ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓటర్ల ముసాయిదా ఫైనల్ లిస్ట్ పూర్తి

కరీంనగర్/జమ్మికుంట/జనవరి 12/అక్షర న్యూస్: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ ఓటర్ జాబితాను ఫైనల్ పబ్లికేషన్ చేసి జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలోని నోటిస్ బోర్డు లో కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు ప్రచురించడం జరిగిందని మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఫైనల్ పబ్లికేషన్ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టి.పి.ఎస్. రాజ్ కుమార్, టి.పి.బి.వో దీపిక, ఎఈ వికాస్, జే.ఎ.వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అస్సిస్తేంట్లు వాణి, భాస్కర్, శ్రీనివాస్ లతో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్‌టీపీసీ రామగుండంలో ముగిసిన వింటర్ జెమ్ వేడుకలు






**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్‌టీపీసీ రామగుండం పీటీఎస్‌లో నిర్వహించిన వింటర్ జెమ్ (జెమ్ -- గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్) కార్యక్రమం సోమవారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా జ్యోతి నగర్ టౌన్షిప్ లోని కాకతీయ ఆడిటోరియంలో నిర్వహించిన ముగింపు సభ ఘనంగా జరిగింది.

కార్యక్రమం దీప ప్రజ్వలనంతో పాటు ఎన్‌టీపీసీ గీతంతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎన్‌టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టీ) చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు డీఎంఎస్ అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఆర్ విభాగాధిపతి శ్రీ బిజయ్ కుమార్ సిక్దార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, జెమ్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు.

వింటర్ జెమ్ శిక్షణలో భాగంగా విద్యార్థినులు నేర్చుకున్న నైపుణ్యాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులకు శిక్షణ విజయవంతంగా పూర్తి చేసినందుకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత జెమ్ 2025 కార్యక్రమం ముగింపు సందర్భంగా తన అభిప్రాయాలు, ఆలోచనలను పంచుకున్నారు. సమాజ అభివృద్ధి, బాలికల సాధికారత దిశగా ఎన్‌టీపీసీ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు.

కార్యక్రమానికి డీజీఎం (హెచ్‌ఆర్) శ్రీ ప్రవీణ్ కుమార్ చౌదరి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్యక్రమం ముగిసింది.





# ఘనంగా స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

యువతే దేశ సంపద, యువతే దేశ శక్తి, యువతే దేశ కీర్తి, యువశక్తి తో దేనినైనా సాధించవచ్చు అన్న యువత ఆదర్శమూర్తి, ఈశ్వర స్వరూపులు స్వామి వివేకానంద 163 వ జయంతి జాతీయ యువజన దినోత్సవ వేడుకలు గోదావరిఖని లో ఘనంగా జరిగాయి .నేషనల్ యూత్ ప్రాజెక్టు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, నిఫా, సంకల్ప, సౌత్ ఏషియన్ ఫెటర్నటి, గాంధీ స్మారక నిధి తెలంగాణ బ్రాంచి ఆధ్వర్యంలో నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఎన్వైపి జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి మరియు ఎంఆర్పి జిల్లా అధ్యక్షులు కరీంనగర్ యు శంకర్ మరియు యు సంతోష్ సాయి శ్రీ తేజశ్రీ సరోజ వివిధ గ్రూపులకు చెందిన ఇంటర్ విద్యార్థినులు ఇందులో పాల్గొని వివేకానందులకు ఘన నివాళు లు అర్పించారు, వారి యొక్క ప్రేరణ సందేశం తోటి మునుముందు కూడా ఈ సమాజంలో మాకంటూ ఒక ప్రత్యేకతను చాటుకొని సమస్యకు పూనుకుంటామని ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ పూనారు ముఖ్యంగా ఆపదలున్నటువంటి వ్యక్తులను ఆదుకోవడం ఎదుటి వ్యక్తులను గౌరవించడం గురుభక్తి దేశభక్తి దైవభక్తి కలిగి ఉండి జాతి సమైక్యతకు పాటుపడతామని ఈ సందర్భంగా విద్యార్థులు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో యాదవ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగరపాలక సంస్థలో ఒక లక్ష 83 వేల 49 మంది ఓటర్లు..

**ఓటర్ జాబితా ప్రకటించిన అధికారులు**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 12 పెద్దపల్లి జిలా అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారశీ రామగుండం నగర పాలక సంస్థ తుది ఓటరు జాబితా సోమవారం ప్రచురించారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహిశీచిన కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , ఆర్ ఓ ఆంజనేయులు , ఆర్ ఐ లు శంకర్ రావు , ఖాజా , టి పి బి ఓ లు హిమజ , సిందూజ పాల్గొని జాబితా ప్రదర్శించారు. మొత్తం అరవై డివిజన్లలో 1, 83, 049 ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 91, 441 , మహిళలు 91, 578 , ఇతరులు 30 ఉన్నారు.

## చీకోడ్ గ్రామ పంచాయతీ తొలి గ్రామ సభ నిర్వహణ



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-12(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామ పంచాయతీ తొలి గ్రామ సభ సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బొమ్మెన ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు పలు ముఖ్యమైన తీర్మానాలను ఆమోదించారు. ఉపసర్పంచ్ అస రంజిత్, పంచాయతీ కార్యదర్శి బాలకిషన్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను ఏర్పాటు చేశారు. గ్రామాభివృద్ధి దిశగా సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా నిర్ణయించారు

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**పెద్దపల్లి టౌన్ జనవరి 12 అక్షరం న్యూస్**

జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని జూలపల్లి మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు బీజేపీ మండల అధ్యక్షులు ఉపసర్పంచ్ కొప్పుల మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఎనగంటి రామ్ మోహన్ రావు మాట్లాడుతూ సర్వమత సమ్మేళనంలో భారత దేశం తరపున పాల్గొని భారత దేశం గొప్ప తనం గురించి, హిందూ మత ఔన్నత్యం గురించి ప్రపంచానికి తెలియజేసి బలమే జీవనశీ బలహీనతే మరణం, లే మేల్కొను నీ గమ్యం చేరే వరకు విశ్రమించకు అనేక సూక్తులను భారత దేశ యువతకు దిశ నిర్దేశం చేసిన ఆ మహనీయుని గొప్ప తనాన్ని గురించి కొనియాడారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ వివేకానంద విగ్రహానికి పాలభిషేకం చేసి పూలమాల వేశారు అనంతరం స్వీట్ల పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మేరుగు రమేష్ ఆవుల రాజు నగునూరి సురేష్ నాగుల అన్వేష్ గడ్డం తిరుపతి రెడ్డి మేరుగు కనకయ్య గొల్లపల్లి రాంరెడ్డి ఒగ్గు మల్లేష్ కోడూరి రాజేశ్వర్ అందే శివప్రసాద్ గుంటిఅశోక్ కేశెట్టి రమేష్ దీకొండ ఆంజనేయులు బైరి భూమయ్య పద్మశాలి మహిళా అధ్యక్షురాలు కొండ విజయ తదితరులు పాల్గొన్నారు



# జర్నలిస్ట్ రమేష్‌ను దూషించిన కారుకూరి రాంచందర్‌ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి





- బెల్లంపల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించిన జర్నలిస్టులు.
- విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం: ఎమ్మెల్యే గడ్డం వినోద్.

మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /జనవరి 12 /అక్షరం న్యూస్ –

ఇటీవల ఎన్‌టీవీలో ప్రసారమైన కథనానికి సంబంధించి, బెల్లంపల్లి ఎన్‌టీవీ స్ట్రింగర్ అందుగుల రమేష్ను అసభ్య పదజాలంతో దూషించిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి కారుకూరి రాంచందర్ను కాంగ్రెస్ పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని జర్నలిస్టులు ముట్టడించారు. ఏఎంసీ చౌరస్తా నుంచి క్యాంప్ కార్యాలయం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్యాంప్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. వార్తలు రాసిన జర్నలిస్టులను బెదిరించడం, దూషించడం అనుచితమని వారు పేర్కొన్నారు. రాంచందర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టుల భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేయడంతో పరిసరాలు హోరెత్తిపోయాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్కు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి రాంచందర్‌పై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీతో జర్నలిస్టులు తమ ఆందోళనను విరమించారు. ఈ ఆందోళనలో బెల్లంపల్లి ప్రతినిధులతో పాటు తాండూరు, కాసిపేట, నెన్నెల, చెన్నూరు, భీమిని, కన్నెపల్లి ప్రాంతాలకు చెందిన పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి...

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంత రాంబాబు,



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 /తల్లాడ (అక్షరం న్యూస్)

మోడీ ఆలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంద రాంబాబు పిలుపునిచ్చారు సోమవారం తల్లాడ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార జాత లో ఆయన పాల్గొని మాట్లాడారు, దేశాన్ని నష్టపరిచే ప్రజా వ్యతిరేక విధానాలను మోడీ అవలంబిస్తున్నారని వీటిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ప్రచారం జాత నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ప్రారంభమైన ప్రచార జాత సోమవారం మండల కేంద్రానికి చేరుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక శ్రామిక రైతు వ్యతిరేక విధానం ఎండగాడుతూ దేశవ్యాప్తంగా, 1,5,000 గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మోడీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానం ప్రధానంగా జాతీయ ఉపాధి హామీ పనిని పేరు మారుస్తూ బిల్లు పేరిట తీసుకొచ్చారని దీన్ని ఆపివేయాలన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ గా మార్చారన్నారు. విద్యుత్ సంస్కరణల బిల్లు తీసుకొచ్చారని వీటిని ఆపివేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో రాష్ట్రంలో అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు తుమ్మ కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, రమ్య, వీరన్న, దాసరి ,మహేష్, రైతు సంఘం నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి, అయినాల రామలింగేశ్వర రావు, చల్లా నాగేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు, పులి కృష్ణయ్య, షేక్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శం..

- జమ్మికుంట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగ శ్రీకాంత్

కరీంనగర్/జమ్మికుంట/జనవరి 12/అక్షరం న్యూస్:



స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు మాట్లాడుతూ; 1984 సంవత్సరంలో అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించారన్నారు. స్వామి వివేకానంద జీవితం ఆదర్శమని అన్నారు. పేదరికంలో ఉండి జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని రామకృష్ణ పరమహంస దగ్గర శిష్యరికాన్ని పొంది, వారి పేరు మీద రామకృష్ణ మఠాన్ని స్థాపించడం జరిగిందని అంతేకాకుండా చికాగోలో జరిగిన సర్వమత సమావేశానికి భారతదేశం నుండి నౌక ద్వారా వెళ్లి, భారతదేశం యొక్క గొప్పతనాన్ని సాంప్రదాయాలను, సంస్కృతిని ఆ వేదిక ద్వారా వివరించాడు. ప్రసంగం ప్రారంభంలో సోదర,సోదరీమణులందరికీ అని మొదలుపెట్టిన తన ప్రసంగం అక్కడ ఉన్నటువంటి 4000 మందిని ఆకర్షింపజేసిందన్నారు. అతి చిన్న 39 సంవత్సరాల వయస్సులోనే మరణించినప్పటికీ, వేయిల ఏళ్ల చరిత్ర చెప్పుకునే విధంగా వారు యువకుల హృదయాల్లో నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు ప్రశాంత్ సన్నీ, రమేష్, మండల ఉపాధ్యక్షులు అకినపల్లి శ్యాం, యూత్ నాయకులు సాయితేజ, సందీప్, భాను, అస్రఫ్, సంతోష్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం 2026 ఆంగ్ల క్యాలెండర్ను ముఖ్యమంత్రి చేతుల మీదుగా డైరీ విడుదల

- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి హామీ

పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 12 అక్షరం న్యూస్;;



తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీ (దైనందిని)లిలిని గౌరవ ముఖ్యమంత్రి గారు ఈరోజు హైదరాబాద్ సచివాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో రామ గుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శ్యామ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. అలాగే పెద్దపల్లి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా కలసి, పెద్దపల్లి జిల్లా ఉద్యోగుల సమస్యలను వివరించారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ“ఇది మన ప్రభుత్వం. మీరు--మేము అన్న తేడా లేకుండా ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుంది. రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్న ఉద్యోగులను విస్మరించే ప్రశ్నే లేదు”.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

- యూత్ డిక్లరేషన్ హామీలు అమలు అయ్యేదెప్పుడు.
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి నరేష్ పటేల్



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 12/అక్షరం న్యూస్:

జమ్మికుంట మండల కేంద్రంలో డివైఎఫ్ఐ మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు సాయి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు నరేష్ పటేల్ హాజరై మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేసేది ఇంకెప్పుడు అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించమంటే నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేయడం సిగ్గుచేటు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిరుద్యోగులందరికీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని జాబ్ కాలండర్ ప్రకటించి నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో యూత్ డిక్లరేషన్ ని ప్రకటించడం జరిగిందన్నారు. జాబ్ క్యాలెండర్ నామమాత్రంగా ప్రకటించిన ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ ప్రకారం ఏ ఒక్క నోటిఫికేషన్ కూడా వేయలేదు అన్నారు. సమగ్రమైన వివరాలతో పూర్తి సమాచారంతో జాబ్ క్యాలెండర్ను ప్రకటించి ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్లను తక్షణమే వేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే అంతవరకు రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 4000 ఇవ్వాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ వికాసం ద్వారా ఇప్పటికే గుర్తించి ఉన్న లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు వెంటనే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ముద్దమల్ల చరణ్ ఉపాధ్యక్షులు జీవన్ నాయకులు జస్వంత్, అబ్రార్, రిజ్వాన్ ఆలీ, విష్ణువర్ధన్, గణేష్ అనిల్ ,శ్రీకాంత్ తదిరులు పాల్గొన్నారు.

## యాగంటి శ్రీనివాసరావు కి నివాళులుఅర్పించిన టిజి ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 (అక్షరం న్యూస్)

సత్తుపల్లి: రామానగరం గ్రామానికి చెందిన యాగంటి శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందారు.. ఈ విషయం తెలుసుకున్న టిజి ఐడిసి చైర్మన్ మువ్వా విజయ బాబు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి చైర్మన్ మువ్వా విజయబాబు ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## రేగుంటలో స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- మరణించిన మిత్రుల జ్ఞాపకార్థం యువత వినూత్న కార్యక్రమం



జగిత్యాల జిల్లా / మెట్‌పల్లి / జనవరి 12 / అక్షరం న్యూస్- :

మెట్‌పల్లి పట్టణం 13వ వార్డు రేగుంటలో గతంలో మరణించిన మిత్రుల స్మారకార్థంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ నిర్వాహకుడు గుడికందుల అజయ్ మాట్లాడుతూ, మన మధ్యనే ఉండి భౌతికంగా దూరమైన మిత్రుల మధుర జ్ఞాపకాలను నిలుపుకోవడానికే ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రతినిత్యం అండగా నిలబడతామని, ఈ కార్యక్రమం ద్వారా ఆ సందేశాన్ని సమాజానికి తెలియజేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం వార్డులో సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నామని, వార్డులోని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రతి పండగ సందర్భంగా ఏదో ఒక సామాజిక లేదా క్రీడా కార్యక్రమాన్ని చేపడుతున్నామని అజయ్ వివరించారు. ఈ టోర్నమెంట్‌ను మండల విద్యాధికారి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ, సామాజిక బాధ్యతతో కార్యక్రమాలు నిర్వహిస్తున్న గుడికందుల అజయ్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

## సత్యవతి కి మువ్వా ఘన నివాళి...



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 (అక్షరం న్యూస్)

సత్తుపల్లి: బెత్తుపల్లి గ్రామం చెందిన యేపూరు సత్యవతి ఇటీవల మృతి చెందారు. టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్డా అమ్ములు , గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దంపతులు ...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 (అక్షరం న్యూస్)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దంపతులు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో , అష్టైశ్వర్యాలతో కళకళలాడుతు ఉండాలని, మంచిగా పంటలు పండి రైతులు ఆనందంగా సుఖసంతోషాలతో ఉండాలని ఆ ఏడు కొండల వాడిని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# సాగు ఖర్చులు తగ్గుతూ రైతులకు ఆదాయం పెరగాలి...






- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,
- చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- రైతులు అవసరం మేరకే యూరియా వినియోగించాలి..
- భూసారం కాపాడుకోవడం ప్రతి రైతు బాధ్యత..
- చింతగుర్తి గ్రామంలో బేయర్స్ కంపెనీ వ్యవసాయ డ్రోన్ లను ప్రారంభించిన మంత్రి తుమ్మల..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 (అక్షరం న్యూస్)

సాగు ఖర్చులు తగ్గుతూ ఆదాయం పెరిగేలా నూతన పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి, సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో బేయర్స్ కంపెనీ వ్యవసాయ డ్రోన్ లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయ డ్రోన్ వినియోగించి పురుగుల మందులు మోతాదులో మాత్రమే చల్లడం ద్వారా భూసారం పెరుగుతుందని, యూరియా వినియోగం తగ్గుతుందని పంటల దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. కెమికల్స్ ఉన్న ఎరువులు వాడకం అధికం కావడం వల్ల పురుగుల మందులు అవసరం ఉంటుందని, రైతులు క్రమ పద్ధతిలో సహజ పద్ధతులలో సాగు చేయడం వైపు దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. బోగస్ కంపెనీలు హెచ్.డి. విత్తనాల పేరిట నకిలీ విత్తనాలు రైతులకు అందించడం వల్ల చాలా నష్టపోతున్నారని మంత్రి తెలిపారు. వ్యవసాయ డ్రోన్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు శిక్షణ అందించి, వారికి సబ్సిడీపై అందించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని అన్నారు. శాటిలైట్ వినియోగించుకుంటూ తెగులు ఎక్కడ ఉందో గుర్తించి అక్కడ మాత్రమే పురుగుల మందు వినియోగించేలా పైలెట్ ప్రాజెక్టు అగ్రి వాస్ కంపెనీతో అమలు చేస్తున్నామని అన్నారు.మన పంట పొలాల ఆరోగ్య పరిస్థితిల గురించి రైతులు తెలుసుకోవాలని అన్నారు. సాయిల్ టెస్టింగ్ రికార్డులను అప్ డేట్ చేస్తూ ప్రతి రైతుకు వివరాలు అందించే విధానం ప్రవేశపెడుతున్నామని అన్నారు. రైతులు వ్యవసాయ ఖర్చులు తగ్గించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పంట నాట్లు వేయడం, పురుగుల మందు చల్లడం వంటి అనేక రకాలుగా వ్యవసాయ డ్రోన్ వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు అధికంగా యూరియా వాడితే పంట పండే శక్తి భూమి కోల్పోతుందని, దీనిని రైతులు దృష్టిలో ఉంచుకోవాలని, ప్రతి రైతు తమ భూమి యొక్క ఆరోగ్య పరిస్థితి మెరుగు పర్చుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని, కొంతమంది రైతులు ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల యూరియా వినియోగిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇదే పద్ధతి కొనసాగిస్తే భవిష్యత్తులో ఆ భూములలో గడ్డి కూడా మొలవదని, రైతులను నాశనం చేసే రాజకీయాలు మనకు అవసరం లేదని అన్నారు. ఎరువుల ధరలు క్రమబద్ధీకరణ ఉండాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగిందని, కాంప్లెక్స్ ధర 1800,యూరియా ధర 260 ఉండటంతో అధికంగా యూరియా వాడటం జరుగుతుందని అన్నారు. రైతులు యూరియా అవసరానికి మించి వినియోగించకుండా అధికారులు ఎప్పటి కప్పుడు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.మన దగ్గర చిన్న, సన్నకారు రైతులే అధికంగా ఉంటారని, వారికి అనుగుణంగా వ్యవసాయ సాంకేతికత వచ్చే విధంగా కంపెనీలు కృషి చేయాలని మంత్రి తెలిపారు. వరి, పత్తి, మిర్చి పంటల సాగులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో కొనసాగుతుందని, భవిష్యత్తులో మన భూమి భూసారం కోల్పోకుండా కాపాడుకుంటూ వ్యవసాయం కొనసాగించాలని మంత్రి పేర్కొన్నారుస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా పంట దిగుబడులు పెరుగుతున్నాయని అన్నారు. వ్యవసాయ సాగులో యూరియా, పురుగుల మందు వాడకం చాలా తగ్గించాలని అదనపు కలెక్టర్ సూచించారు. డ్రోన్ ల ద్వారా వ్యవసాయ రంగంలో ఎటువంటి లాభాలు ఉంటాయి అనే అంశాలను రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రోన్ వినియోగం ద్వారా కూలీల కొరత సమస్య తగ్గుతుందని, ఎంత అవసరమో అంతే యూరియా పొలాల్లో వాడటం వల్ల మన భూముల సారం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, చింతగుర్తి సర్పంచ్ ప్రియాంక, బైయర్ కంపెనీ ప్రతినిధులు నాయుడు, శివానంద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతోత్సవం

- వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగుదాం
- బీసీ ఆజాదీ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చిలుక మారి శ్రీనివాస్




కరీంనగర్/హుజురాబాద్/జనవరి 12/అక్షరం న్యూస్ :

స్వామి వివేకానంద జయంతిపురస్కరించుకుని హుజురాబాద్ పట్టణంలోని బీసీ ఆజాదీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చిలుక మారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆ మహనీయుని జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.అతని త్యాగం, అతని పోరాటం నేటికీ చిరస్మరణీయం అన్నారు.నేటి యువత వారు చూపిన మార్గాన్ని అనుసరించి,మన దేశానికి మంచి పేరు తీసుకురావాలని,వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు.వివేకానందుని ఆశయాలను కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ మండల ప్రధాన కార్యదర్శి మమునూరి ప్రవీణ్, సహాయ కార్యదర్శి పంజాల వెంకటేశ్వర్లు గౌడ్,మండల ఉపాధ్యక్షుడు కందుకూరి భాస్కర్,కొల్లిపాక శ్రీనివాస్,ఎర్ర బోజు నారాయణ,పద్మశాలి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు సబ్బని రాజేందర్,పోగు శ్రీనివాస్,కొత్తూరు జీవన్, రావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి..

- జెండా పండుగను విజయవంతం చేయండి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12/ వైరా (అక్షరం న్యూస్)

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అదేశనుసారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యకులు నూతి సత్యనారయణ గౌడ్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జెండ పండుగ కార్యక్రమం ఇంటింటి కీ జెండ కట్టించే కర్యక్రమంలో భాగంగా వెర్రా మండలానికి ఇన్చార్జిగా నియమింపబడిన గుంటి భవాని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఇంటింటికి జెండా పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలంలోని ముఖ్య నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ యొక్క ఇంటింటికి జెండ కట్టించే కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది. ఈ కర్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ ఛైర్మెన్ బొర్ర రాజశేఖర్ వైరా మార్కెట్ కమిటి చైర్మన్ బోళ్ల గంగ రావు వైరా మున్సిపల్ మాజీ ఛైర్మన్ సూతకాని జైపాల్ వైరా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి వైరా పట్టణ అధ్యక్షులు ఎదునూరి సీతరాములు. కట్ల సంతోష్ పమ్మి ఆశోక్ పాలేటి నరసింహరావు రాజశేఖర్ షేక్ అన్వర్ పాష వీరంశెట్టి సీతరాములు యాత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.ల

## కొత్త కియా సెల్టోస్ కార్‌ను ఆవిష్కరించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి..

- అత్యాధునిక హంగులున్న ఈ మోడల్ మరింత ఆదరణ పొందాలని ఆకాంక్షించిన రామసహాయం



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12( అక్షరం న్యూస్)

ఖమ్మం: ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా తన రెండో జనరేషన్ సెల్టోస్ ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం నగరంలోని గోపాలపురం వద్ద గల ఆటోమోటివ్ కియా షోరూంలో జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ఆవిష్కరించారు. సేల్స్ జనరల్ మేనేజర్ కే. శ్రీనివాస్, సర్వీస్ మేనేజర్లు వెంకటకృష్ణ, పవన్ ఈ వాహన ప్రత్యేకతలను ఎంపీకి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ...మిడ్ సైజ్ ఎస్ యూవీ సెగ్మెంట్లో మంచి ఇంటీరియర్, ఎక్స్ టీరియర్లతో పనోరమిక్ సన్ రూఫ్ తో ఎంతో ఆకర్షణీయంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా కియా షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ.. మన రహదారులకు తగినట్లుగా మోడల్ రూపకల్పన జరిగిందని, బోల్డ్ స్టైలింగ్, వెర్సెటల్ ఇంజన్ ఆప్షన్లను అందిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డిని షోరూం సిబ్బంది ఘనంగా సత్కరించగా.. సెల్టోస్ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షిస్తూ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ ( టీఏసీ ) సభ్యులు ఉమ్మినేని కృష్ణ, కాంగ్రెస్ నాయకులు మొగిలిచర్ల సైదులు పాల్గొన్నారు.




## రోడ్డు భద్రత నియమాలు డ్రైవర్లు కచ్చితంగా పాటించాలి



రాజన్న సిరిసిల్ల, జనవరి -12 (అక్షరం న్యూస్):

రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రవాణా శాఖ సిబ్బంది వాహనాలు నడిపే డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు భద్రతపై అవగాహన కల్పించారు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలని, ఎక్కువమంది ప్రయాణికులను వాహనాలలో ఎక్కించుకోవద్దని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది సౌమ్య, రమ్య, ప్రశాంత్ ఎల్లేష్ పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ లో మహిళలకు ముగ్గురు పోటీలు



రాజన్న సిరిసిల్లకి జనవరి -12 (అక్షరం న్యూస్):

సంక్రాంతి సంబరాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిలుగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ టెక్స్టైల్ చైర్మన్ గూడూరీ ప్రవీణ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలుగు సాంప్రదాయానికి అద్దం పట్టేలా పడుతూ ముగ్గులను వివిధ రకాల రంగులతో వేసి అలరించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలతో పాటు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులను కలిసిన ప్రజాప్రతినిధులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 12 :

మండలంలోని ఖిలాషాపురంగ్రామని కి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శాగ కవిత అశోక్, ఉప సర్పంచ్ బక్క సరిత మల్లేష్ అధికారికంగా పలువురు ప్రభుత్వ అధికారులను, ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ దంపతులు రఘునాథపల్లి మండల ప్రభుత్వ అధికారులు తహసీల్దార్, ఎంపీడీఓలను, రఘునాథపల్లి గ్రామ నూతన సర్పంచ్ ఎన్నికైనా బొల్లం ఉమారాణి రాజీవ్ లను ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖిలాషాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు కావటి యాదగిరి, కో-ఆర్డినేటర్ ముప్పిడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, మాజీ పాక్స్ డైరెక్టర్ జిట్టే వీరస్వామి, మైనారిటీ మండల అధ్యక్షులు మొహమ్మద్ గౌస్, ఖిలాషాపురం యూత్ అధ్యక్షులు మేడే అశోక్, 11వ వార్డ్ మెంబర్ సంగి రాజు, 9వ వార్డ్ మెంబర్ బుడిగే సునీత, శాగ అరుణ్, ఎండీ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తా

- సర్పంచ్ గోడిశాల లలిత సోమయ్య

జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) జనవరి 12,:

గ్రామ ప్రజలందరి సహకారంతో కోడూరు గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని గ్రామసర్పంచ్ గోడిశాల లలిత సోమయ్య అన్నారు. సోమవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో మొదటి గ్రామ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రధాన సమస్యలను గుర్తించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం విడుదల చేసే నిధుల నుండి ప్రధాన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని పలు తీర్మాణాలు చేశారు. గ్రామంలోని శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. అధికారులు గుర్తించి కొత్త ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంచుకొండ ఎత్తిపోతల పథకం

# ప్రారంభానికి రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలి...





- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- రైతులు లాభ సాటి ఆయిల్ పంప్ పంట సాగు వైపు దృష్టి సారించాలి..
- రాములుతండా నుంచి చింతగుర్తి కొర్లబోడు తండా క్రాస్ రోడ్డు వరకు 2.5 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 (అక్షరం న్యూస్)

రఘునాథపాలెం: మంచుకొండ ఎత్తిపోతలపథకం ప్రారంభానికి రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి, సోమవారం రఘునాథపాలెం మండలంలో రాములు తండా నుంచి చింతగుర్తి కొర్లబోడు తండా క్రాస్ రోడ్డు వరకు 2.5 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామానికి 10 లక్షల రూపాయల గ్రాంట్ అందిస్తామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట మేరకు గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళలకు ప్రభుత్వం నాణ్యమైన చీరలను ఉచితంగా పంపిణీ చేసిందని, పెద్ద వయస్సు గల మహిళలకు ప్రత్యేకమైన డిజైన్ అందించామని అన్నారు. సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు చేపట్టిన మంచుకొండ ఎత్తిపోతల పథకం పూర్తయిందని,ఆ ప్రాజెక్టు క్రింద నీళ్ళు వదిలే కార్యక్రమానికి రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. మండలంలో 3వ పంటకు సైతం సాగునీరు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, రైతులు పెద్ద ఎత్తున పామాయిల్ పంట సాగు చేయాలని అన్నారు.ఆయిల్ పామ్ పంటతో రైతులకు మంచి లాభాలు వస్తాయని, అంతర్ పంటల క్రింద కూర గాయలు, పత్తి, పప్పులు సాగు చేసుకోవచ్చని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి రఘునాథపాలెం మండలంలో రోడ్లు వేయిస్తుందని అన్నారు. మండలంలో రోడ్డు కనెక్టివిటీ పెరగడం వల్ల ప్రజలందరికీ చాలా ఉపయోగం జరుగుతుందని తెలిపారు. 2.5 కోట్లతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను గ్రామస్తులు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తూ ఎక్కడ ఎటువంటి పొరపాటు జరిగిన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని రావాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, రాములు తాండ సర్పంచ్ బానోతు వెంకట్రాం, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో ఏ ఎల్ ఎం ఎస్ ఈ సమావేశం.....





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ జనవరి 12 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో అంగన్వాడి ఏఎల్ఎంఎస్ఈ సమావేశం అన్నారుగూడెం 8 వ అంగన్వాడి కేంద్రం నందు సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు సూపర్వైజర్ సత్యవతి, అంగన్వాడి టీచర్ల సమక్షంలో జరిపించారు, అనంతరం చిన్నపిల్లలకి అక్షరాభ్యాసాలు మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ద్వారా జరిపించారు. అనంతరం కార్యక్రమాలను ఉద్దేశించి మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈరోజు గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లలు యోగక్షేమలతో ఉన్నారు అంటే కేవలం అంగన్వాడి కేంద్రాల పనితీరేనని, వారు నిరంతరం మాతా శిశు సంరక్షణలో ప్రత్యేక పర్యవేక్షణలలో ఉంటూ వారిని కంటికి పాపల చూసుకుంటున్నారని ఆయన అన్నారు. ఏదేమైనా మీ అంగన్వాడి కేంద్రాల పనితీరు చాలా సంతృప్తినిస్తోందని ఇదే పనితీరు భవిష్యత్తులో కూడా పోషిస్తారని,రానున్న రోజుల్లో పంచాయతీ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో కృత నిశ్చయంతో పనిచేసి గ్రామాన్ని సంపూర్ణ ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా సర్పంచ్ ఉప సర్పంచ్ గా ఎన్నికై మొదటిసారి అంగనవాడి కేంద్రానికి విచ్చేసిన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు లను వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఏ ఎస్ డిపిఓ నవ్య, సూపర్వైజర్ సత్యవతి,పల్లె దవాఖాన వైద్యులు గోపి,స్థానిక అంగన్వాడి సెంటర్ టీచర్ నాగమల్లేశ్వరి,క్లస్టర్ పరిధిలో ఉన్న అంగన్వాడి టీచర్లు,ఏఎన్ఎం లు, పంచాయతీ సిబ్బంది, మల్టీపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ లను సన్మానించిన మేకల మార్కెట్ నాయకులు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 12 అక్షరం న్యూస్:

సెంటినరీ కాలనీ లోని మేకల మార్కెట్ లో ఇటీవల ఎన్నికైన స్థానిక రత్నాపూర్ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు, పన్నూరు సర్పంచ్ చిందం మహేష్ లను సోమవారం మేకల మార్కెట్ నాయకులు ఘనంగా సన్మానించారు. మైసమ్మ దేవాలయంలో పూజారి శ్రీనివాసచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ లను శాల్వాలతో సత్కరించి బొకే అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామాంజనేయ మేకల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఒర్రె సురేష్,ఒర్రె సదయ్య, అల్వాల వెంకన్న,అల్వాల తిరుపతి, బత్తిని ఐలయ్య, బనుక అంజి, ఎండీ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆస్తి కోసం పెంచిన తల్లిని చంపిన దత్తత కొడుకు



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జనవరి 12, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం. నీరుకుల్ల గ్రామానికి చెందిన ఐలవేని భాగ్యమ్మసంతానం లేకపోవడంతో, తన మరిది కుమారుడైన ఐలవేని నర్సయ్య కుమారుడైన ఐలవేని సాయి, ను దత్తత తీసుకుని పెంచింది. 4 నెలల క్రితం భాగ్యమ్మ భర్త రాజయ్య చనిపోయాడు. నిందితుడు సాయి మద్యానికి బానిసగా మారి ఎలాంటి పనులు చేయకపోవడంతో, భాగ్యమ్మ అతడిని తరచుగా మందలించేది. దీనిని మనస్సులో పెట్టుకుని, దత్తత తల్లిను చంపినట్లయితే ఆమెకు సంబంధించిన ఆస్తి తనకే వస్తుందని ఐలవేని సాయి తన దత్తత తల్లిని హత్య చేయాలని నిర్ణయించుకుని అదే ఉద్దేశంతో జనవరి 11 తేదీన దత్తత తల్లి కు మద్యం తాగించి, అనంతరం గొంతు నులిమి హత్య చేశాడు. ఈ విషయంలో మృతురాలు భాగ్యమ్మ బంధువులు నిందితున్ని గట్టిగా నిలదీయడంతో విషయం వెలుగు లోకి వచ్చింది. మృతురాలి అన్న పిట్టల రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై చంద్రకుమార్ కేసు నమోదు చేశారు. సుల్తానాబాద్ సి ఐ సుబ్బారెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

## నో హెల్మెట్.. నో పెట్రోల్ అమలు సామాజిక బాధ్యత

- ప్రతి పెట్రోల్ బంక్ యజమానులు అమలు చేయాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, జనవరి - 12(అక్షరం న్యూస్):

ప్రతి పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్.. నో పెట్రోల్ అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా జాతీయ మాసోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని పెట్రోల్ బంక్ యజమానులతో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. దేశంలో గత ఏడాది 4,80,000 ప్రమాదాలు జరిగాయని, దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రతి రోజు రోడ్డు ప్రమాదాల్లో 20 మంది మృతి చెందుతున్నారని వివరించారు. జిల్లాలో గత ఏడాది 290 ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ప్రాణ నష్టం జరిగేది ద్విచక్ర వాహన దారులేకేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని తెలిపారు. పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా "నో హెల్మెట్ నో పెట్రోలు అమలు చేయాలని, బంక్ లలో పని చేసే సిబ్బందికి ఈ సమాచారం చేరవేసి పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ.. ప్రతి బంక్ యజమానులు తమ బంక్ లో నో హెల్మెట్ .. నో పెట్రోల్ ఫ్లెక్సీలు రెండు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటింటికి జెండా కట్టే పండగ విజయవంతం చేయాలి..

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12( అక్షరం న్యూస్)

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయలు వీరభద్రం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జండా పండగ కార్యక్రమం ఇంటింటికి జండా కట్టించే కార్యక్రమంలో భాగంగా ఏన్కూరు మండలానికి ఇన్చార్జిగా నియమించబడిన ఆవుల రామకృష్ణ కొప్పెర సుగుణ మహిళా అధ్యక్షురాలు సమీక్షంలో మండల వ్యాప్తంగా జెండా పండుగ ఇంటింటికి జెండా కట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నరేంద్ర మార్కెట్ చైర్మన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జి సూర్యనారాయణ రాసబంటి పిచ్చయ్య మరియు పాములు గంగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ బాధ్యులు గ్రామపంచాయతీ సర్పంచులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

- సీఎస్ రామకృష్ణారావు
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్




రాజన్న సిరిసిల్ల, జనవరి - 12(అక్షరం న్యూస్ ):

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని సీఎస్ రామకృష్ణారావు ఆదేశించారు. సీఎస్ రామకృష్ణారావు కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని, తగినంత అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారో లేరో పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సామగ్రి సమకూర్చుకోవాలని పేర్కొన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ ఎస్ టీ బృందాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిడ్డంగా అమలయ్యేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లాల వారీగా కలెక్టర్లను పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫొటో ఎలక్టరోల్స్ జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాల వివరాలను సిఎస్ కు జిల్లాల వారీగా కలెక్టర్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి ఇన్ ఛార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారుల నియమాకానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిర్వహణలో లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, డీఈవో వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు ఖాదీర్ పాషా, అన్వేష్, ఎన్నికల విభాగం అధికారులు ప్రవీణ్, అన్సార్, మీర్జా ఫసహత్ అలీ బేగ్ పాల్గొన్నారు.

# మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ వైరాలోనే కొనసాగించాలి..





- **రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీల డిమాండ్..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 వైరా (అక్షరం న్యూస్)

వైరాలో గల మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని బోనకల్‌కు తరలించడానికి ప్రభుత్వం పూనుకోవడం సరైన చర్య కాదని, ఎంవిఐ కార్యాలయాన్ని వైరాలోనే కొనసాగించాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి. సోమవారం వైరా సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి చంతనిప్పు చలపతిరావు అధ్యక్షతన నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, బీఆర్ఎస్ మండల కార్యదర్శి బాణాల వెంకటేశ్వర్లు, వైరా టౌన్ అధ్యక్షులు మద్దెల రవి, టీడీపీ నాయకులు సురేందర్, మోత్కూరు వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ వైరా, తల్లాడ, కొనిజర్ల, బోనకల్, మధిర, ఎర్రుపాలెం మండలాలకు కేంద్రంగా ఉన్న జంక్షన్ వైరా పట్టణమని, అలాంటి వైరాలోనే మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఉండటం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వారు అన్నారు. రైతులు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల రిజిస్ట్రేషన్ కోసం, డ్రైవింగ్ లైసెన్స్ పనుల కోసం బోనకల్‌కు వెళ్లాల్సిన పరిస్థితి వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఉన్న వైరాలోనే మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధిర ఎమ్మెల్యేగా, ఉప ముఖ్యమంత్రి అయిన మల్లు భట్టి విక్రమార్క బోనకల్‌లో అవసరమైతే నూతనంగా సబ్ రిజిష్టేషన్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని, కానీ వైరాలో ఉన్న కార్యాలయాన్ని మాత్రం తరలించకూడదని సూచించారు. వైరాలోని మోటార్ వెహికల్ కార్యాలయాన్ని తరలించే ప్రయత్నం చేస్తే ప్రజల ఆగ్రహాన్ని ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ప్రాంతంలోని అన్ని మండలాల ప్రజలను సమీకరించి ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) పార్టి జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు నాయకులు తోట నాగేశ్వరరావు, షేక్ నాగుల్ పాషా, కొంగర సుధాకర్, టీఆర్ఎస్ నాయకులు లాల్ మహమ్మద్, టీడీపీ నాయకులు శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు మనుబోలు వెంకటకృష్ణ, ఏదునూరు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మేడా రాణి వర్ధంతి కి ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 /వైరా (అక్షరం న్యూస్)

దిశ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ మేడా సంపత్ మాతృమూర్తి మేడా. రాణి వర్ధంతి సందర్భంగా రాణి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పిసిసి కార్యదర్శి రంగన్న వైరా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి కట్ల సంతోష్ దార్నా రాజశేఖర్. సర్పంచ్ లు శీలం చంద్రశేఖర్ రెడ్డి మాజీ సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 వైరా ( అక్షరం న్యూస్)

ఇటీవల రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు వడ్డాది రాము వెంకటరత్నం. మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ టీచర్స్ కాలనీలోని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్ని రకాలుగా ఆదుకుంటామని అధైర్యపడుద్దని కుటుంబానికి భరోసా కల్పించి చిన్నారులు ఓం సాయి వికాస్. పార్ధులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హామీ ఇచ్చారు అనంతరం ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని యువజన కాంగ్రెస్ నాయకుడు అన్సర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది తిరిగి ఇంటికి రావడంతో ఆన్సర్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్. మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు కట్ల సంతోష్ ధర్నా రాజశేఖర్. గ్రంధి ప్రవీణ్ కుమార్ మిట్టపల్లి శ్రీనివాసరావు భూక్య. బిక్య తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల మురిపెం.. సంక్రాంతి సంబరం...





- ఏదులాపురంలో అట్టహాసంగా 'ముగ్గుల పోటీలు..
- తండోపతండాలుగా తరలివచ్చిన 825 మంది ఆడపడుచులు..
- సృజనాత్మకతకు అద్దం పట్టిన రంగురంగుల రంగవల్లులు..
- విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి పొంగులేటి దంపతులు, ఎంపీ రఘురాం రెడ్డి..
- వృద్ధురాలి ఉత్సాహానికి మంత్రి ఫిదా.. ప్రత్యేక నగదు పురస్కారం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 (అక్షరం న్యూస్)

ఏదులాపురం : తెలుగు లోగిళ్లలో సంక్రాంతి వెలుగులు ముందే వచ్చాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు కనులవిందుగా సాగాయి. మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సాయి ప్రభాత్ నగర్‌లో జరిగిన ఈ మెగా పోటీలకు మహిళా లోకం పోటెత్తింది. ఏకంగా 825 మంది మహిళలు రంగురంగుల రంగవల్లులతో ఏదులాపురం వీధులను ఇంద్రధనుస్సులా మార్చేశారు.

### అబ్బురపరిచిన సృజనాత్మకత..

మహిళలు కేవలం ముగ్గులు వేయడమే కాకుండా, వాటిలో సామాజిక అంశాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను చొప్పించి తమ సృజనాత్మకతను చాటారు. రైతన్నకు భరోసా, మహిళా రక్షణ వంటి అంశాలను ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### విజేతలకు 'నగదు' కానుకలు..

పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి: లక్ష్మిప్రసన్న (రూ. 30,000), ద్వితీయ బహుమతి: ఎన్. విజయ (రూ. 25,000), తృతీయ బహుమతి: కె. నిర్మల (రూ. 20,000), నాల్గవ, ఐదవ: వి. నాగమణి (15వేలు), వి. రమాదేవి (10వేలు), 6 నుంచి 10 స్థానాల్లో నిలిచిన వారికి తలా రూ. 5,000 అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ అందరి ఆశీస్సులు కోరుకుంటున్నాను. ఈ ముగ్గుల పోటీలు మన సంస్కృతికి అద్దం పడుతున్నాయి. 80 ఏళ్లు దాటిన వృద్ధురాలు కూడా ఈ వయస్సులో పోటీలో పాల్గొనడం చాలా గొప్ప విషయమని ప్రశంసిస్తూ ఆమెకు ప్రత్యేకంగా రూ. 2 వేలు బహుమతిగా ఇచ్చారు. 11 నుంచి 20 స్థానాల వారికి రూ. 2వేలు చొప్పున, 21 నుంచి 30 స్థానాల వారికి ప్రత్యేక బహుమతులు అందజేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

## మేరీమాత 11 వ వర్సికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన...

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ
- మేరీమాతకు ప్రత్యేక పూజలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ అగ్రహారం బ్రాహ్మణపల్లి 7 వ వార్డు నందు మేరీమాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి నేటి 11 సంవత్సరాలు ఈ 11 వ వర్సికోత్సవ సందర్భంగా మేరీమాత విగ్రహ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పణితి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరై మేరీమాత విగ్రహం వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులునూతి సత్యనారాయణ ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ మాట్లాడుతూ... ప్రపంచ దేశాలు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రపంచ శాంతి కోసం ప్రార్థనలు నిర్వహిస్తారు ఆ యేసుక్రీస్తుని ఆ మరియమ్మ తల్లిని ఎంతగానో ఆరాధిస్తూ ఉంటారని ఈ సందర్భంగా వారి ఆశీస్సులు ఎల్లవేళలా వైరా మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లి గ్రామ ప్రజలకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఆ దేవుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈరోజు నన్ను ఇక్కడికి ఆహ్వానించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు నమస్కారాలు తెలియజేసుకుంటూ మేరీమాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటామన్నారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోదిల హరినాథ్, రంగ జనార్ధన్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, పణితి వెంకటేశ్వర్లు, వీరంశెట్టి సీతారాములు, పెరుగు ప్రసాద్, పెద్దప్రోలు లక్ష్మయ్య, మూల దుర్గారావు, వెంకన్న, రామారావు, మైకేల్, షేక్ పాషా, ఫాదర్స్ ప్రదీప్ రెడ్డి, రాజు, వెంకటేశ్వర్లు, అల్లు జయరాజు, పణితి శాంతయ్య, షేక్ సైదులు, దొడ్డ శౌరి, పణితి సుందరరావు, కందుల అర్జున్ రావు, కామా ప్రవీణ్, కందుల నిశాంత్, అల్లు బుజ్జిబాబు, మణిగంటి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు...



## రిజర్వేషన్ అనుకూలిస్తే 15వ వార్డు నుండి పోటీ చేస్తా



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా)జనవరి 12, అక్షరం న్యూస్.

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలిస్తే 15వ వార్డు నుండి పోటీ చేస్తానని మహమ్మద్ అక్బర్ తెలిపారు. తెరాస పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆశీస్సులతో తాను తప్పకుండా విజయం సాధిస్తానని అన్నారు. 15వ వార్డు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న తను ప్రజాసేవ చేయాలన్న లక్ష్యంతో మున్సిపల్ ఎన్నికల్లో బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. పదవి కోసం కాకుండా ప్రజా సేవలో కొనసాగాలన్న లక్ష్యంతో ముందుకు వస్తున్న తనను 15వ వార్డు కు చెందిన అన్ని వర్గాల ప్రజలు ఆదరించి ప్రోత్సహించాలని మహమ్మద్ అక్బర్ కోరారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవచేసే భాగ్యాన్ని కల్పించాలని వార్డు ప్రజలను కోరారు. తాను, కౌన్సిలర్ గా గెలిస్తే వార్డులో కనీస సౌకర్యాలు కల్పించడంతోపాటు 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తానని ఈ సందర్భంగా అక్బర్ తెలిపారు.

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు...



వైరా ఇంచార్జ్ ఏసిపి వసుంధర యాదవ్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 వైరా (అక్షరం న్యూస్)

వైరా టౌన్.. సంక్రాంతి పండగ సందర్భంగా కోడిపందాలు పేకాట జూదం వంటి అసంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వైరా ఇన్చార్జ్ ఏసిపి వసుంధర యాదవ్ అన్నారుసోమవారం ఏసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రజలు ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని పేకాట జూదం కోడిపందాలు వంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు ఆర్థికంగా నష్టపోవద్దని కోరారు. ఈ కార్యకలాపాలు జరిగిన సమాచారాన్ని ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఏకగ్రీవమైన సర్పంచ్ ఫోరం ఎన్నికలు



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జనవరి 12, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం లో నూతనంగా గెలిచిన సర్పంచ్ల ఫోరం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అన్నీ పదవులు ఏక గ్రీవంగా ప్రతిపాదించారు. సుల్తానాబాద్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులుగా నామని రాజిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఏరుకొండ స్రవంతి రమేష్ ,అబ్బోజు కవిత బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శి గా కోదాటి సాయికిరణ్ సహాయ కార్యదర్శి ఉప్పు లక్ష్మి,కొత్తూరి స్వరూప, క్యాషియర్ గా జూపల్లి తిరుమలరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల రాములు,తో పాటు మండలంలో నీ అన్ని గ్రామపంచాయతీ సర్పంచ్లు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## యువతకు మార్గదర్శకుడు స్వామి వివేకానంద

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.**



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జనవరి 12, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ పట్టణంలో సోమవారం రోజు స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,తన బోధనలతో భారతదేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శ ప్రాయుడని అన్నారు. దేశ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పి యువతను మేల్కొల్పిన దార్శనికుడుగా కొనియాడారు. ఆయన జీవిత గాధను ప్రతి ఒక్క భారతీయుడు, ముఖ్యంగా యువకులు చదవాలని అన్నారు. ఆయన బోధనలను పాటిస్తూ ఆయన అడుగుజాడల్లో నడిస్తే యువతకు తిరుగు లేదని అన్నారు. సూర్యచంద్రుడు ఉన్నంతకాలం స్వామి వివేకానంద ఆదర్శాలు మాత్రం ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సామల హరికృష్ణ, జిల్లా గ్రంథలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సామల రాజేంద్రప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, ఊట్ల వరప్రసాద్, ఎం. రవీందర్, గజభింకార్ శ్రీనివాస్, అమిరిశెట్టి రాజలింగం, డి. రాజయ్య, చింతల రాజు, పల్ల సురేష్, అమీనుద్దీన్, దూడం లింగమూర్తి, ఆవుల శివకృష్ణ, గోరె, సాదుల కరుణాకర్, జూపాక కుమారస్వామి, ప్రకాష్ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## దేవాలయానికి రూ.10వేల అందించిన మాక్ సెక్యూరిటీ కాంట్రాక్టర్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 12 అక్షరం న్యూస్:

రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయానికి సోమవారం మాక్ సెక్యూరిటీ కాంట్రాక్టర్ మహంత్ అర్జున్ కుమార్ రూ.10వేలు విరాళంగా అందించారు. ఆర్జీ-3 లో ప్రైవేట్ సెక్యూరిటీ కాంట్రాక్టు నిర్వహిస్తున్న మాక్ సెక్యూరిటీ కాంట్రాక్టర్ మహంత్ అర్జున్ కుమార్ ను ఇటీవల దేవాలయం సభ్యులు కలిసి ఆలయ అభివృద్ధికి సహకరించగలరని కోరగా రూ.10 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సెక్యూరిటీ కాంట్రాక్టర్ మహంత్ అర్జున్ కుమార్ ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ రావికంటి గుండయ్య, వైస్ చైర్మన్ గుండ శంకరయ్య, గుండ శంకరయ్య, మాజీ చైర్మన్ దొంతుల సురేష్, కేశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# 2027-28 విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా సమీకృత గురుకులాలలు ప్రారంభించాలి

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పై సమీక్ష
- ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థుల ను సిద్ధం చేయాలి
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం




పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 12 అక్షరం న్యూస్;

2027-28 విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ప్రారంభించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం హైదరాబాద్ నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పై మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారుల కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఌఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఌ

ఈ సందర్భంగా ఌడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూఌ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతి పై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పని తీరు పురోగతి పై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, 2027-28 విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అంశం పై జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**అన్నదానం, పండ్లు మిఠాయిల పంపిణీ**





జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్వామి వివేకానంద నూట అరవై మూడు జయంతి వేడుకలను పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా డా.కండెరావు. సుధారాణి, కరీంనగర్, బయ్యాపు ప్రభంజన్ రెడ్డి వారి సౌజన్యం తో స్థానిక ఇందిరమ్మ కాలనీ లోని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ ఆవరణంలో సోమవారం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా స్వామి వివేకానంద చిత్ర పటానికి ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఆ తరువాత కార్యక్రమన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.స్వామి వివేకానంద ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి అని, నరేంద్ర నాథ్ దత్తా రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడని తెలిపారు. భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి. రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడని వివరించారు. ఆనాడే చికాగో లో జరిగిన సర్వ మత కార్యక్రమం లో ఆయనకు కొద్ది నిముషాలు ఇచ్చినా సమయంలో మన దేశ సంస్కృతి, సాంప్రదాయాల విశిష్టతను సనాతన ధర్మ గొప్పదనాన్ని చాటి చెప్పిన మహనీయులు వివేకానంద అని వర్ణించారు. అనంతరం అరవై నాలుగు మందికి అన్నదానం చేసి, పండ్లు, మిఠాయిలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ నిర్వాహకులు దాసరి.స్వప్న మహేష్ తో పాటు అమ్మలు, అక్క చెల్లండ్లు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపు లపై కలెక్టర్‌కు ఫిర్యాదు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-12(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామం లో మిషన్ భగీరథ పైపు లు పై తోట ధర్మేందర్ సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారుగత ఐదు సంవత్సరాల క్రితం త్రాగునీటి సరఫరా కోసము మిషన్ భగీరథ పైపులు తెప్పించారని... వాటిని వినియోగించకుండా ఒక ప్రైవేటు గోదాంలో ఉంచారని. పాత పైపులతో నిర్మాణం చేపట్టి కొత్త పైపులను అనుకుంటున్నారని. దాదాపు నాలుగు లక్షల విలువైన ఈ పైపులపై సమగ్ర విచారణ జరిపి కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్టు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్ఆర్ఐ జిల్లా అధ్యక్షులు తోట ధర్మేందర్ తెలిపారు

## రామగుండం కమిషనరేట్‌లో పేకాట, కోడిపందాలపై పటిష్ట నిఘా



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాజ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల జోన్‌లలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో పేకాట,కోడిపందాలు, ఇతర చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహించడంతో పాటు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించిన కీలక ప్రదేశాలలో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కమిషనరేట్ సరిహద్దు జిల్లాలు మరియు ఇతర రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్‌లతో సమన్వయం ఏర్పాటుచేసి సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పేకాట,కోడిపందాలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100అబశ్రీశ్రీకు సమాచారం అందించాలని ప్రజలను ఆయన కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

## ఈజీఎస్ ద్వారా పశువుల పాకకు నిర్మాణానికి ముగ్గు



ఓదెల/ పెద్దపల్లి జనవరి 12

(అక్షరం న్యూస్) మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఓదెల గ్రామంలో ఐదుగురికి పశువులపాక నిర్మాణానికి ముగ్గులు పోసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఈసి శ్వేత టి ఏ జనార్ధన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓదెల గ్రామ సర్పంచ్ సతీష్ కనకి రెడ్డి. హాజరయ్యారు ఈ సందర్భంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వివిధ రకాల పనులను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని గ్రామ అభివృద్ధి కావాలంటే గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారానే గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి అని ప్రజలంతా దాన్ని వినియోగించుకొని అభివృద్ధి చెందాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనకిరెడ్డి సతీష్ ఈసీ శ్వేత టి ఏ జనార్ధన్ పంచాయతీ కార్యదర్శి చంద్రారెడ్డి వార్డు సభ్యులు రాంపల్లి రాజయ్య రాచర్ల అశోక్. మరియు గోపతి ప్రవీణ్ సమ్మయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు

# నృత్య కళాకారిణి ఇనుగాల తనుశ్రీ మృతికి సంతాపం తెలిపిన వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్







**వరంగల్ జిల్లా** / జనవరి 12 / అక్షరం న్యూస్ - :

వరంగల్ క్రిస్టియన్ కాలనీకి చెందిన వర్ధమాన నృత్య కళాకారిణి ఇనుగాల తనుశ్రీ (19) అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆదివారం మృతిచెందారు. తనుశ్రీ భరత నాట్యం, కూచి పూడి, కథక్ నృత్య ప్రదర్శనలో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుతో పాటు పలు జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు. వరంగల్ క్రిస్టియన్ కాలనీకి చెందిన ఇనుగాల సునీల్ కుమార్, కవిత దంపతుల పెద్ద కూతురు తనుశ్రీ కొంత కాలంగా బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్నారు. వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ తనుశ్రీ భౌతిక ఖాయానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సునీల్ కుమార్ కుటుంబానికి సంతాపం తెలిపారు. వారికి మనో ధైర్యం కల్పించాలని దేవుని కోరారు. వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ తెలిపారు.

# సీఎం కప్పు టార్చ్ రన్ ర్యాలీని ప్రారంభించిన శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్







వరంగల్ జిల్లా / వర్ధన్నపేట / జనవరి 12 / అక్షరం న్యూస్ - :

సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గం లోని వర్ధన్నపేట మండలం మరియు పరువతగిరి మండలాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్పు టార్చ్ రన్ ను వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ కాగడాను వెలిగించి టార్చ్ ర్యాలీ ప్రారంభించడం జరిగింది. సీఎం కప్పు యొక్క ముఖ్య ఉద్దేశం యువత చెడు మార్గాల వైపు ప్రయాణం చేయకుండా ఆటపాటల యందు ప్రతిభతో పలు రంగాల్లో ముందుండే విధంగా క్రీడలు దోహదపడతాయని చెప్పి సీఎం కప్పు ను ఏర్పాటు చేయడం జరిగింది అని వారన్నారు. ప్రధానంగా “మత్తు వదలాలి మైదానంలో ఉండాలి” అన్న నినాదానంతో నేడు సీఎం కప్పు గ్రామస్థాయి ఇదే నెల 23 నుండి మండల స్థాయి తర్వాత నియోజకవర్గాల స్థాయి వచ్చే నెల మొదటి వారంలో రాష్ట్రస్థాయి క్రీడలు జరుగుతాయి కావున నియోజకవర్గాల వారీగా విద్యార్థులు క్రీడాకారులు పాల్గొని సీఎం కప్పును విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అయుబ్, శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల్ అధ్యక్షులు ఎద్దు సత్యం, పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోత్ శీను, మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్పంచులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా స్వామి వివేకానంద 164 వ జయంతి వేడుకలు





రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/ జనవరి -12 (అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రంలో వివేకానంద 164 వ జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు వివేకానంద విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ.స్వామీ వివేకానంద చిన్ననాటి నుండే ఆధ్యాత్మికం వైపు ఆకర్శితులయ్యారన్నారు. ముఖ్యంగా రామకృష్ణ పరమహంస బోధనలు ఆయనపై ప్రభావం చూపించడంతో హిందూ సన్యాసిగా మారారు.హిందూ సమాజానికి వివేకానంద చేసిన కృషిని కొనియాడారు.స్వామి వివేకానంద ఆధ్యాత్మిక ప్రసంగాలు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిని పొందాయన్నారు. మానవసేవనే మాధవ సేవగా భావించి ప్రజలు సేవా దృక్పథం అలవర్చుకోవాలన్నారు. చికాగోలో జరిగిన ప్రపంచ సర్వ మత సమ్మేళనంలో ఆయన పాల్గొని అక్కడికి వచ్చిన అతితులని సోదర సోదరిమనులారా అంటూ ప్రసంగించి హిందూ సమాజంలో ఉన్న మానవతా విలువలను ప్రపంచానికి పరిచయం చేశారు..నేటికీ వివేకానంద చూపిన బాటలో యావత్ భారతదేశం పయనిస్తుండటం గర్వకారణమన్నారు. అలాంటి మహనీయుల ఆశయాలను రాబోయే తరాలకు అందించడం మన బాధ్యతగా భావించాలని భావించారు. అదే సమయంలో వివేకానందుని బోధనలు పలువురికి ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,ఉపసర్పంచ్ తాళ్ల విజయ్, పోతుగల్ ఉపసర్పంచ్ కోల కృష్ణ,మెంగని మహేందర్,జిల్లెల్ల మల్లేశం,మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి, చికోటి మహేష్,బెదురప్రశాంత్,వరి వెంకటేష్,చిగురు వెంకన్న,దీటి సత్యం, పప్పుల శ్రీకాంత్,పాశం హరీష్,గూడ బాల్ రెడ్డి,గంగాల రాజేష్,ప్రభాకర్ రావు,దగ్గు నవీన్,దుద్దెడ భాను,తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ తుది జాబితా ప్రకటించిన మున్సిపల్ కమిషనర్.



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 12, అక్షరం న్యూస్.

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల వార్డుల వారీగా ఓటర్ లిస్ట్ తుది జాబితాను సోమవారం రోజు మున్సిపల్ కమిషనర్ టి.రమేష్ మున్సిపల్ కార్యాలయఆవరణ లోప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రభుత్వం ఓటర్ దరఖాస్తులు కు ఇచ్చిన గడువు లో 35 దరఖాస్తులు వచ్చాయని వాటిలో 14 దరఖాస్తులను ఓటర్ల వారి వార్డులలో చేర్చడం జరిగిందని మరో 21 దరఖాస్తులు రిజెక్ట్ అయ్యాయని తెలిపారు. 15 వార్డులలో 16824 ఓటర్లు ఉన్నారని అతి స్వల్పంగా 5 వ వార్డులో 1003 ఓటర్లు ఉన్నారని అత్యధికంగా 12 వ వార్డులో 12 29 ఓటర్లు నమోదై ఉన్నారని 13 వార్డులలో దాదాపు 1000 నుండి 1100 ఓటర్లు ఉన్నారని వివరించారు. 16 వ తేదీన పోలింగ్ స్టేషన్ ల వారిగా ప్రకటిస్తామని తెలిపారు. అన్ని వార్డులకు సంబంధించి ఓటర్లు తమ ఓట్లు వినియోగించుకునేలా సర్వం సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, ఏ.ఈ. రాజ్ కుమార్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక మినీ మేడారం సమ్మక్క -సారలమ్మ జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందించిన యూప్ టివి సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి



కరీంనగర్/వీణవంక/జనవరి 12/అక్షరం న్యూస్: వీణవంక మినీ మేడారం సమ్మక్క- సారలమ్మ జాతర రెండు సంవత్సర ఒకసారి పాడి రామకృష్ణారెడ్డి, పాడి ఉదయానందన్ రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. 2026 సంవత్సరంలో జరగబోయే సమ్మక్క- సారలమ్మ జాతర 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 28 నుండి ఆధ్యాత్మిక వేడుకలు నిర్వహిస్తున్నామని పాడి ఉదయ్ నందన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వీణవంకలో జరిగే మినీ మేడారం జాతరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనవలసిందిగా మర్యాదపూర్వకంగా కలిసి 50 సంవత్సరాల ఆహ్వాన పత్రికను ప్రత్యేకంగా అందజేశారు.

# బెల్ట్ షాపులకు తరలుతున్న ప్రభుత్వ మద్యం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -12(అక్షరం న్యూస్ )

బెల్ట్ షాపులను నిషేధించామని ప్రభుత్వం ఎంత చెబుతున్నా ఎక్కడ చూసిన బెల్ట్ షాపులు దర్శనమిస్తూనే ఉన్నాయి. మద్యం షాపుల పని వేళలు ముగిసిన తర్వాత మందు బాబులు బెల్ట్ దుకాణాలను ఆశ్రయిస్తున్నారు.దీనిని అదునుగా తీసుకుని ముస్తాబాద్ మండలం లోని ప్రభుత్వ మద్యం దుకాణాలు సొమ్ములకు ఆశపడి నిబ్‌కు రూ.5 పెంచి విక్రయిస్తున్నారు. ప్రోత్సహిస్తున్న వైన్సు నిర్వహకులు ముస్తాబాద్ మండలంలో ప్రభుత్వం లైసెన్సు ఇచ్చిన అధికారికంగా ఉన్న 3 వైన్సులున్నాయి. వీటి ద్వారా మండలంలో వినియోగదారులకు మద్యం సరాఫరా చేయాలి. అయితే వైన్సులకు వెళ్లలేనివారు, రాత్రి వైన్సులు లేని సమయంలో మద్యం అవసరం ఉన్నవారు బెల్ట్ షాప్ లలో కొనుగోలు చేస్తున్నారు. వీరికి వైన్సు నిర్వహకులు కొండంత అండగా ఉంటున్నారు. మీ దగ్గరికి ఎవరూ రారు.. మేము చూసుకుంటాం అని భరోసానిస్తున్నారు. అందుకుగానూ ఒక్కో బీరుపై రూ.5, మద్యం బాటిల్‌పై రూ.10 వసూలు చేస్తున్నారు. బెల్ట్ షాప్ నిర్వహకులు వినియోగదారుల నుంచి ఒక్కో సీసాపై రూ.20-40 వసూలు చేస్తున్నారు.వైన్సుల్లో స్పెషల్ కౌంటర్..ఈ బెల్ట్ షాపుల నిర్వహకులకు మద్యం అమ్మేందుకు వైన్సుల్లో స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. సాధరణంగా వినియోగదారులకు ఇచ్చే కౌంటర్‌తో పాటు పక్కనే ప్రత్యేక షెట్టర్ ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. చట్టపరంగా ఒక వ్యక్తికి పరిమిత స్థాయిలోనే మద్యం అమ్మాలి. కానీ బెల్ట్ నిర్వహకుల నుంచి అక్రమంగా వసూళు చేసుకుని ఎన్నంటే అన్ని కాటన్లు ఇచ్చేస్తున్నారు.వాటిని యదేచ్ఛగా ఆటోలలో బహిరంగానే తరలిస్తున్నారు వీరు ఇస్తున్న అండతో గ్రామాల్లో విచ్చలవిడి అమ్మకాలు యథేచ్ఛగా

కొనసాగుతున్నాయి. పెద్ద గ్రామాల్లో గ్రామానికి పదిపైనే ఉండగా.. చిన్న గ్రామాల్లో సైతం నాలుగైదు దుకాణాలు ఉంటున్నాయిఅడిగేవారే లేరు : గొలుసు దుకాణాల నిర్వాహకులు ధికారులకు నెలవారీగా మామూళ్లు సమర్పించుకోవడంతో, ఈ దందాపై చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.



## మున్సిపాలిటీ కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

- జల్లే జయరాజు సిఐటీయు మండల కార్యదర్శి.



మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 12/అక్షరం న్యూస్:-

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కార్యాలయం ముందు తెలంగాణ మున్సి పల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు.) మున్సిపాలిటీ కార్మికుల మండల అధ్యక్షులు జాటోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి. జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ కార్మికులకు చెల్లించడంలో జాతీయం ఎందుకని అన్నారు.ప్రతి నెల నెల వేతనాలు చెల్లించకపోవడం వల్ల గత నాలుగు నెలలుగా వేతనాలు రాక మున్సిపాలిటీ కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ కార్మికులు పండుగ ముందు పస్తులు ఉండవలసి వస్తుందని తక్షణమే సంబంధిత అధికారులు ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని, కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కట్టవుతున్న ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లేకపోవడం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులకు పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు జీవిత బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించి, కార్మికులకు తక్షణం పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో ఎండి అక్బర్,వల్లందాస్ అనిల్,వీరన్న,కృష్ణ,సుంచు రవి,తాటి వెంకన్న,కె ప్రమోద్, లింగాడవు యాకయ్య,దుర్గం మరియమ్మ,సత్యమ్మ,కొంగర కవిత,తేళ్ల సుజాత,యాకమ్మ, లక్ష్మి,అశోక్,ఈదునూరి ప్రభాకర్ బి వీరన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అతివేగం వద్దు.. నిదానమే ముద్దు..

- అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు దినేష్, స్పాట్కస్..
- ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 వైరా ( అక్షరం న్యూస్)

అతివేగం వద్దు నిదానమే రక్షణ అని వైరా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు జి. దినేష్, కె. స్పాట్కస్ అన్నారు.37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సలో

భాగంగా వైరా ఆటో యూనియన్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ.. వాహనదారులు అతివేగంగా నడపవద్దని అతివేగం ప్రమాదకరమని అన్నారు. నిదానమే మనకు రక్షణ అని ప్రతి ఒక్క వాహనదారుడు అది గమనించాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపద్దని వాహనాలు నడిపేటప్పుడు మన బాధ్యతలు మన కుటుంబం మన పిల్లలు ప్రతి ఒక్కరు మనకు గుర్తుకు రావాలని ఎందుకంటే అతివేగంగా నడిపిన మద్యం తాగి నడిపిన ఏదైనా ప్రయాణాలు జరిగితే మన మన కుటుంబం బోధన ఏ విధంగా ఉంటుందో ఒకసారి ఆలోచించుకోవాలని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో సీ.ఎం.కప్ క్రీడాజ్యోతి ర్యాలీ



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా)జనవరి 12, అక్షరం న్యూస్.

పెద్దపల్లి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అక్కపాక సురేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెకండ్ ఎడిషన్ సీ.ఎం. కప్ క్రీడాజ్యోతి ర్యాలీ సుల్తానాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎం.ఈ.ఓ రాజయ్య,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ముస్త్యాల రవీందర్, అమీర్ శెట్టి తిరుపతి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణ ,పాల్గొని క్రీడాజ్యోతిని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీ.ఎం కప్ క్రీడా పోటీలు గ్రామీణ, పట్టణ స్థాయిలోని క్రీడాకారులకు మంచి వేదికగా నిలుస్తాయని తెలిపారు. యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించుకోవాలని సూచించారు. సీఎం కప్ ద్వారా దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ ర్యాలీలో సీనియర్ క్రీడాకారులు గుణపతి, అమీర్ శెట్టి రాజలింగం, అబ్బయ్య గౌడ్, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్,పేట కార్యదర్శి దాసరి రమేష్, గెల్లు మధుకర్, ఆలేటి సంపత్, వెంకటేష్, ప్రణయ్, సత్యం, శివ, ఎల్లె రాజు అజ్జుతో పాటు పలువురు క్రీడాకారులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### గోదావరిఖని జిఎం కాలనీ గ్రౌండ్లో

# చందర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





- తెలంగాణ ఆడబిడ్డలను కంటికి రెప్పలా చూసింది
- బీఆర్ఎస్ ప్రభుత్వం
- సంక్రాంతి నాడు కేసిఆర్ పాలన కోరుకంటూ... జై తెలంగాణ ...జై కేసీఆర్ అంటూ ముగ్గులు వేయాలి
- రామగుండం మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ మహానేత తొలి సీఎం కెసిఆర్ గారి పదేళ్ల పాలనలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకుపెద్దపీట వేశారనివారి హయాంలోనే మహిళల సంక్షేమం జరిగిందని,ఆడబిడ్డలను కంటికి రెప్పలా కాపాడిన ఘనత కెసిఆర్ గారికి దక్కుతుందని,రాబోవు కాలంలో కేసీఆర్ పాలన రావాలని సంక్రాంతి పండుగ నాడు జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ మహీళమణులంతా ముగ్గులు పెట్టాలని రామగుండం మాజీ శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులుకోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖని పట్టణం జిఎం కాలనీ మైదానంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

పదేళ్ల కెసిఆర్ పాలనలోమహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలు, పేదఆడబిడ్డలకు పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష నూటపదహార్లు అందించింది కేసీఆర్ అన్నారు. మహిళ సంక్షేమానికి కేసీఆర్ హాయంలోనే జరిగిందన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ ఉద్యమానికి ఈ మహిళ లోకమంతా అండగా నిలిచారని ముగ్గులతో జై తెలంగాణ నినాదాలతోతెలంగాణ వాదాన్ని ఎత్తుకున్నారని గుర్తుచేశారు.2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలోఆడబిడ్డలకు జరిగింది ఏమీ లేదనిరెండు సంవత్సరాలుగా బతుకమ్మ పండుగకుబతుకమ్మ చీరలు అందించలేక పోయరన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పాలన పట్ల విసిగిపోయారనికెసిఆర్ గారు మళ్లీ సీఎం కావాలని ప్రతి ఒక్కరు కోరుకున్నారని అన్నారుసంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటి మహిళలు ముందుజై తెలంగాణ జై కేసీఆర్ అంటూ ముగ్గులు వేయాలని కోరారు. అనంతరం ముగ్గుల పోటిల్లో విజయం సాధించిన మహీళలకు బహుమతులు అందించారు. మెదటి బహుమతి పద్మకు 10 వేలు, రెండవ బహుమతి దుర్గం రేణుక కు 5 వేలు మూడవ బహుమతి దివ్యకు 3 వేలు ముగ్గుల పోటీల్లో పాల్గోన్న 100 మంది మహిళలు చీరాలను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు అందించారు. ఈ కార్యక్రమం లో కౌశిక హరి మూల విజయ రెడ్డి పాముకుంట్ల భాస్కర్ కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేణీ జనగామ కవిత సరోజినినారాయణదాసు మారుతి వడ్డెపల్లి శంకర్ అచ్చే వేణు జక్కుల తిరుపతి నీరటి శ్రీనివాస్ పిల్లి రమేష్ చల్లా రవీందర్ రెడ్డి నూతి తిరుపతి రంగ జ్యోతి భాను ప్రసాద్ ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ కిరన్ జీ నిమ్మరాజుల సాగర్ గుర్రం పద్మ తదితరులు

## చందానగర్ పోలీస్ స్టేషన్ ని ఆకస్మిక తనిఖీ చేసిన మాదాపూర్ డీసీపీ సిహెచ్ శ్రీనివాస్



శేరిలింగంపల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 12

చందానగర్ పోలీస్ స్టేషన్ ను మాదాపూర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు ఉదయం 10: 30 కు పోలీస్ స్టేషన్ చేరుకొని వివిధ రకాల కేసుల గురించి రికార్డులు చెక్ చేశాడు. ఇన్స్పెక్టర్ విజయ్, పిఎస్ కు సంబంధించిన ఎస్ఐలతో ప్రత్యేక మీటింగ్ పెట్టి తదితర అంశాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా డిసిపి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇక్కడ జరిగే ప్రధాన సమస్యల గురించి తెలుసుకున్నారు. ప్రతి కాలనీలో పెట్రోలింగ్, నిరంతరం పర్యవేక్షణ చేయాలని సిఐ విజయ్ నీ ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్ పెడ్లర్స్ ను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చిన బాధితులతో కూడా మాట్లాడారు, అనంతరం రిసెప్షన్ రైటర్ దగ్గర ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. నేరాలు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి కాలనీలలో పెట్రోలింగ్ చేసి ప్రజలకు భద్రత కల్పించాలని అన్నారు. సంక్రాంతి పండుగకు పతంగులకు సంబంధించిన చైనా మాంజా అమ్మేవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీ లో భాగంగా ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తొలిరోజే మన శకర వరప్రసాద్ గారు...జోరు




పండగకు వస్తున్నారు.. అంటూ టాలీవుడ్‌లో పండగ తీసుకొచ్చారు మన శంకరవరప్రసాద్ గారు. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ప్రేక్షకుల ముందుకువచ్చి హిట్‌టాక్‌తో అలరిస్తోంది. చాలా రోజుల తర్వాత వింటేజ్ చిరును చూశామంటూ అభిమానులు సంబర పడుతున్నారు. దీంతో ప్రీమియర్స్ పూర్తికాగానే మూవీ టీమ్ సక్సెస్ సెలబ్రేషన్స్ చేసుకుంది. చిరంజీవితో పాటు అనిల్ రావిపూడి, సాహు గారపాటి, సుస్మిత కొణిదెల కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపించుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ పెద్ద పండగకు భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విజయం సాధించింది. దీంతో టికెట్స్ హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయి. తాజాగా చిరు ఈ సినిమాతో మరో ఘనత సాధించారు. ప్రీమియర్స్‌లోనే వన్ మిలియన్ డాలర్లరు వసూలు చేసిన చిరు రెండో చిత్రంగా ఇది నిలిచింది. మరోవైపు ప్రముఖ టికెట్ బుకింగ్ యాప్ బుక్‌మై షోలో 24 గంటల్లో 2లక్షల 86వేల టికెట్స్ అమ్ముడైనట్లు పేర్కొంది.

## ఆర్. జె హవాయ్ స్టోర్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి, ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 12 / అక్షరం న్యూస్ - :12/01/2026

సోమవారం రోజున ఎస్సీ నగర్ హైవే మెయిన్ రోడ్డు మెట్టు గార్డెన్స్ ఎదురు ఆర్.జె హవాయి స్టీల్ డోర్స్ షాప్ యజమాని ఎం.డి పాషా జునైద్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ఆహ్వానశీ మేరకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వారితో పాటు మరో ముఖ్య అతిథి ఉమ్మడి ఖమ్మం జిల్లా మెంబర్ అఫ్ పార్లమెంట్ ( ఎం.పీ ) రామ సహాయం రఘురాం రెడ్డి షాపును ప్రారంభించారు. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధార పడకుండా వ్యాపార రంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి పొంగులేటి అన్నారు. కొత్తగూడెం రామవరంలో నూతనంగా ఏర్పాటు చేసిన హవాయ్ స్టీల్ స్టోర్ ను రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై స్టోర్ ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ నిర్వాహకులు స్వయం ఉపాధితో పాటు మరికొందరికి ఉపాధి కల్పించాలన్నారు. యువత తమకు నచ్చిన రంగాలలో శిక్షణ తీసుకున్నట్లయితే బ్యాంకులు రుణాలను మంజూరు చేస్తుందని తద్వారా చిన్న, మధ్యతరహా, భారీ వ్యాపారాలను చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. యువత నేటి కాలానుగుణంగా అన్ని రకాల నైపుణ్యాలను కలిగి ఉండాలని, యువత తమలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి తమకు నచ్చిన రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, కోనేరు సత్యనారాయణ, కంచర్ల చంద్రశేఖర రావు, కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టియుసి, పిట్ సెక్రటరీ లు, సెంట్రల్ కమిటీ, బ్రాంచ్ కమిటీ, ట్రెజరర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళనాయకురాళ్లు, మిత్రులు శ్రేయోభిలాషులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## జనగామలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమన్న ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై, స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, యువత స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ సేవకు అంకితమవ్వాలని, క్రమశిక్షణతో కూడిన జీవితం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, సేవ, దేశభక్తి మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సుల్వ లక్ష్మీ నారాయణ మరియు లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ,కోడూరి రమేష్, మచ్చా విశ్వాస్, మధరబోయిన రాకేష్, అందే రాజ్ కుమార్,బూడిద హర్ష, సురేష్, సంతోష్ తదితరులు పాల్గొని స్వామి వివేకానందకు ఘన నివాళులు అర్పించారు.

## వోల్లాల శ్రీ చరణ్ జన్మదినం సందర్భంగా బియ్యం పంపిణీ....

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కన్నాల గ్రామపంచాయతీ ఫస్ట్ వార్డ్ మెంబర్ కాసర్ల రాజేశ్వరి వి శ్రీ చరణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మహిళలకు బియ్యం పంపిణీ చేశారు.. వోల్లాల సురేష్ సునీల దంపతుల కుమారుడు శ్రీ చరణ్ ఇంకా ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి.. నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో ఆ భగవంతుని దీవెనలతో మరింత మందికి సేవ చేసేలా ఎదగాలని దేవి లక్ష్మీ నరసయ్య అన్నారు.. కాగా మహిళలు శ్రీ చరణ్ కు జన్మదిన శుభాకాంక్షలతోపాటు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వామి వివేకానంద 123 వ జయంతి వేడుకలు.

మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 12/అక్షరం న్యూస్ :-స్వామి వివేకానంద 163వ జయంతి పురస్కరించుకొని కేసముద్రం పట్టణ కేంద్రంలో వివేకానంద సమితి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు అనంతరం బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని సమాజానికి సేవ చేయాలన్నారు.స్వామి వివేకానంద జీవితాన్ని ప్రతి ఒక్క భారతీయుడు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ ఇనుప కండరాలు,ఉక్కు నరాలు, వజ్ర సంకల్ప మనసున్న యువత ఈ దేశానికి కావాలి.ఇలాంటి వారు వంద మంది ఉన్నా చాలు,ఈ ప్రపంచాన్ని మార్చేయవచ్చు అని చాటి చెప్పిన గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి భువనగిరి ఉపేందర్, సీనియర్ నాయకులు,రామడుగు వెంకటాచారి గాంధీ వెంకట్ రెడ్డి, ఓలం వీరభద్రం, మండల ఉపాధ్యక్షురాలు చంద్రకళ మంగిశెట్టి నాగయ్య, మహమ్మద్ ఖాసిం, బానోత్ సంపత్ సింగంశెట్టి మధుకర్, విహెచ్పి మండల అధ్యక్షులు కంచు సురేందర్, బొల్లోజు వీరన్న,జంగిటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి వేడుకలు

మహబూబాబాద్ /కేసముద్రం/జనవరి 12/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందుని జీవితం, తత్వాలు,యువతకు ఆయన ఇచ్చిన సందేశాల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.విద్య, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని స్వామి వివేకానందునికి ఘనంగా నివాళులర్పించారు.

## వైరా క్రాంతి కళాశాలలో ఘనంగా స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 వైరా (అక్షరం న్యూస్)

వైరా స్థానిక ఎస్ ఆర్ ఠాగూర్ విద్యా సంస్థలైన శ్రీ క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జన్మదిన సందర్భంగా విద్యా సంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత , చైర్మన్ వాసిరెడ్డి సునీత నరేంద్ర దత్త చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. " రన్ ఫర్ స్వదేశీ".... కార్యక్రమంలో భాగంగా విద్యా సంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ వివేకానందుని రచనలు రాజయోగ, కర్మయోగ, జ్ఞాన యోగ, మొదలైన రచనల ద్వారా యువతను ఉత్తేజపరిచిన ఘనత స్వామి వివేకానందునిది అని అందుకే ఆయన జన్మదినాన్ని " యువజన దినోత్సవం గా జరుపుకుంటున్నామని, ఆయన జీవిత విశేషాలను స్ఫూర్తిగా తీసుకుని వ్యక్తిగత విజయవంతంతో పాటుగా పరోక్షంగా దేశ సేవలో నిమగ్నమవాలని ఆ రకంగా యువత పటిష్టమైనటువంటి భవిష్యత్తును నిర్ణయించుకోవడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. యువజన దినోత్సవం సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు వివిధ విభాగాలలో క్రీడలు నిర్వహించారు. మంచి ప్రావీణ్యత, ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించి బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణారావు, మజీద్ వేణు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా కలిసి పార్టీ కోసం పనిచేయాలి





- ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురం మంత్రులం.. అన్నదమ్ములవలె ఉన్నాం..కాంగ్రెస్ పార్టీని ఇంకా బలోపేతం చేయడమే మా అందరి ఆలోచన..
- కొత్తగూడెం కార్పొరేషన్ మీద మూడు రంగుల మువ్వన్నెల జెండాను ఎగరవేయాలి.
- కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా తోట దేవి ప్రసన్న.
- ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి.





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 12 / అక్షరం న్యూస్ –

సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నూతనంగా ఎన్నికైన శ్రీమతి తోట దేవి ప్రసన్న ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహా యం రఘురాం రెడ్డి, శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నేతలు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను గెలిపించుకొని రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడంలో కీలకపాత్ర పోషించాలి అని ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానాలను బంగారం పళ్ళెంలో పెట్టి బహుమతిగా ఇవ్వాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలుగా, అభిమానులుగా, కుటుంబ సభ్యులుగా, మనందరి పైన బాధ్యత ఉంది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజా ప్రభుత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురం మంత్రులం ఉన్నాం అని మాలో ఎవరికీ ఎలాంటి భేషజాలు లేవు అని ఎవరు ఎన్ని అసత్య ప్రచారాలు చేసి మాపై కుట్రలు పన్నినా కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ఎవరూ నమ్మవద్దు అని కాంగ్రెస్ పార్టీని ఇంకా బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాం అన్నారు.



కాంగ్రెస్ పార్టీ అంటేనే ఒక పెద్ద మహావటవృక్షం అని ఆవృక్షం పచ్చగా ఉంటేనే మనమందరం చల్లగా ఉంటాం అని ఆ చెట్టుకొమ్మలు, మొదలను నరుక్కుంటే ప్రమాదంలో పడేది మనమే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఎన్నో ఏండ్లుగా పార్టీ కోసం కష్టపడుతూ కన్నీళ్లు పెట్టుకుంటూ, జెండాను మోస్తూ పోరాటం చేసిన కార్యకర్తలకు అన్నివేళలా మీ ఇంటి పెద్ద కొడుకుగా, ఒక తమ్ముడిగా, అన్నలా అండగా ఉంటాను అని పొంగులేటి అన్నారు.

ఎన్నికలు, అధికారం, పదవులు వస్తుంటాయి పోతుంటాయి. ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీని ఇప్పుడు ఉన్నదానికంటే మరింత బలోపేతం చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా అంటేనే కాంగ్రెస్ కంచుకోట అనేలాగా చేయడంలో అందరం కృషి చేయాలి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా దీవెనలతో కాంగ్రెస్ పార్టీకి మంచి విజయాలు వచ్చాయి అన్నారు.త్వరలో జరిగే కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్ మీద మూడు రంగుల మువ్వన్నెల జెండాను ఎగరవేయడమే మన లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలునివ్వడం జరిగింది.

## ఘనంగా మాదినేని నికిత పుట్టినరోజు వేడుకలు

### పలు సేవా కార్యక్రమాలు..వృద్ధులను ఆదుకోవాలి..మాదినేని సునీత



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 వైరా ( అక్షరం న్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతుల కుమార్తె నికిత పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వైరా వరసిద్ధి వినాయక మందిరంలో గో పూజలు నిర్వహించి నిరుపేద మహిళలకు నిత్యఅవసర సరుకులు పంపిణీ గోవులకు దాన అందించారు. అనంతరం వైరా సాయిబాబా మందిరంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 15 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు గొల్లపూడి వృద్ధుల విశ్వాస గృహం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాదినేని సునీత మాట్లాడుతూ వృద్ధులను చిన్న పిల్లలతో సమానంగా చూడాలని వారికి కావలసిన వైద్య సేవలు సకాలంలో అందించి వారి ఆరోగ్యానికి తోడ్పడాలని ఆశ్రమ నిర్వాహకులకు సూచించారు చలికాలంలో చలిని తట్టుకునేందుకు వృద్ధులకు దుపట్లను అందించమని తెలిపారు గతంలో కూడా ప్రతి సంవత్సరం వింటర్లో వృద్ధులనుఆదుకొని దుప్పట్లును అందించామని తెలిపారు. అనంతరం నికిత పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు క్లబ్బు కోశాధికారి గద్దెనీరజ క్లబ్ సభ్యులు నల్లమోతు లక్ష్మీనారాయణ పుప్పాల అనంతరామయ్య రంగా సత్యనారాయణ చింతలపూడి వెంకటేశ్వరరావు మాదినేని లక్ష్మణరావు నాగరాణి మాదినేని రామనారాయణ నాగమణి మాదినేని హారిక తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెం గ్రామలో పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీరకృష్ణ పశు వైద్యులు డాక్టర్ అనాస్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 / తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల గొల్లగూడెం గ్రామంలో జిల్లా పశు గుణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీర కృష్ణ , ఉప సర్పంచ్ కృష్ణా నాగలక్ష్మి రుబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పశువులలో వస్తున్న వివిధ రకాల వ్యాధులు ప్రభలం కాకుండా ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని గ్రామంలో పశువులకు వినియోగించుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ అనాస్ మందాని, జే ఓ నాగరాజు, సిహెచ్ఓ చుక్కారావు, సూపర్వైజర్ శివకృష్ణ, గోపాల్ మిత్ర సత్యనారాయణ, రమేష్, వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబరు దుర్గారావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇసనపెల్లి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు, పోషక లోపు ఉన్న గేదెలకు వివిధ రకాల మందులను కూడా పంపిణీ చేశారు.

## శ్రద్ధ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి..

వైరా సిపిఐ మండల కార్యదర్శియామాల గోపాలరావు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి/12 వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సిపిఐ వంద సంవత్సరాల ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా గోడ పత్రికలను మండల ఆఫీసు నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గోపాలరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ పేద బడుగుబలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడుతున్న ఆర్టిఏ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పెట్టపల్లి రాఘవరావు గారపాటి అశోక్ రాయపూడి శ్రీను రాకేష్ రెడ్డి ఎస్ కే యాకూబల్లి వాళ్ల సురేష్ రాంబాబు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609